సంపుటం 12 సంచిక 262 రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

14—10—1959 హైదరాబాదు బుధవారం సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 6 పేజీలు 7 నయా పైసలు

కుటుంబనియంత్రణకు ప్రత్యేక మంత్రి?

బొంబాయి, అక్టో 13: భారత కుటుంబ నియంత్రణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి దన్వంతి రామారావు నేడిక్కడ రోటరీ క్లబ్‌లో మహిళల సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో జనాభా పెరుగుదల, కుటుంబ నియంత్రణ సమస్యలను చూడడానికి ఒక మంత్రిత్వశాఖను తక్షణమే సృష్టించాలని అన్నారు. ప్రస్తుతం అనేక ఆరోగ్య పథకాలలో నిమగ్నమైన భారత ఆరోగ్యశాఖ కుటుంబ నియంత్రణపై ఏ మాత్రం దృష్టిని కేంద్రీకరించలేదన్నారు. ప్లానింగ్ కమిషన్ ఆరోగ్యశాఖకు కేటాయించిన రు. 274 కోట్లలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి రు. 5 కోట్లు కేటాయించబడినవన్నారు.

ఆందోళనలేనందున బొంబాయి విభజన

సంగ్లి, అక్టో 13: కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ భారతదేశం నిరుద్యోగం, దారిద్ర్యం మున్నగు అనేక జటిల సమస్యలతో సతమతమవుతున్నా, స్వాతంత్ర్యానంతరం చాల అభివృద్ధి సాధించినదన్నారు. ఈ సమస్యల్ని పరిష్కరిస్తేనేగాని దేశం పురోగమించలేదు: ప్రజల జీవనస్థాయి అభివృద్ధి చెందదు బొంబాయి రాష్ట్రం విభజించబడి మహారాష్ట్రం ఏర్పడుతుందనికూడ శ్రీమతి ఇందిరా గాంధీ సూచించారు- ఇప్పుడు ఆందోళన లేనందున ఆ పని తేలికవుతుందన్నారు-

ఏపరిస్థితిలోకూడ భూమి రైతుల యాజమాన్యంలోనే ఉండాలి

దేశప్రగతికి సహకార మే ఉత్తమ మార్గం

అధికోత్పత్తి లక్ష్యంగా చేనేత పరిశ్రమను అభివృద్ధిపరచండని శ్రీనెహ్రూ ఉద్బోధ

చీరాల నూలుమిల్లు శంకుస్థాపనసభలో ప్రసంగం

చీరాల, అక్టో 13

చీరాల సహకార నూలు మిల్లు భవనాలకు యీ ఉదయం శంకుసాపనోత్సవం కావిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అక్కడ సమావేశమైన లక్షమంది ప్రజల నుద్దేశించి "దేశం ప్రగతిని సాధించాలంటే ప్రజలు సహకారమార్గంలో పనిచేయాలి" అని ఉద్ఘాటించారు.

ఈనాడు దేశంలో పురుషులు, స్త్రీలు చేయిచేయికలిపి సహకారంతో పనిచేయాల్సి ఉందంటూ శ్రీ నెహ్రూ సమావేశానికి చాలమంది మహిళలుకూడా హాజరైనందుకు హర్షం వెల్లడించారు.

విజయవాడలో రాత్రి విశ్రమించి ప్రధాని శ్రీ నెహ్రూ తెల్లవారుజామునే ప్రత్యేక రైలులో బయలుదేరి ఇక్కడికి చేరుకున్నారు. ఇక్కడ సభముగిశాగానే శ్రీ నెహ్రూ తమ ప్రత్యేక రైలులో నెల్లూరు వెళ్లారు

దేశంలో చేనేత కార్మికులు నిర్వహిస్తున్న ప్రముఖపాత్రను-ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం గుర్తించింది- ఎన్నో కష్టాలెదుర్కొనికూడా వారు మంచివస్త్రం తయారు చేయగలుగుతున్నారు- ఈ ప్రాంతాలలో చేనేత పరిశ్రమ చాలమందికి జీవనోపాధి కల్పిస్తున్నమాట వాస్తవం అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూ చీరాలకు రాగానే మిల్లు డైరెక్టర్ బోర్డు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య [ఎం-ఎల్-ఏ] పూలమాల వేశారు—

మిల్లు భవనాల నిర్మాణానికి 40 లక్షలు అంచనా వేశారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో దేశ దారిద్ర్య స్థితిని ప్రస్తావించారు- దేశంలో ఉత్పత్తిని అధికంచేస్తూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశమంతటా అనేక రంగాలలో కృషి జరుగుతున్నదన్నారు- పారిశ్రామిక, వ్యావసాయిక, విద్యా రంగాలలో సాధించబడుతున్న అభివృద్ధిని పేర్కొని శ్రీ నెహ్రూ ప్రజలకు ఇతోధికాధికారాల్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు- ఇందులో ఆంధ్రదేశ్‌లో పంచాయత్ సమితి ఏర్పాటు చేయడం ప్రథమ చర్యగా ఆయన పేర్కొన్నారు-

ప్రజలు కష్టపడి పనిచేయాలి, తమ విషయాలు తామే నిర్ణయించుకోవాలి, నాడే దేశం ప్రగమిస్తుందని నెహ్రూ ఉద్బోధించారు-

రెండు వందల ఏండ్ల క్రితం భారతదేశం ఐరోపా, అమెరికాలకన్న బాగా ఉండేది. కాని దాస్యబంధనా లేర్పడ్డాయి. తరువాత మహాత్ముని చాయ కశ్యాన స్వరాజ్యం సంపాదించుకున్నాం. ఇక ఆర్థికాభివృద్ధిని సాధించడం మన లక్ష్యం. ఈ లక్ష్యాలకై సమైక్యకృషి జరగాలి. అధునాతన సాంకేతిక శాస్త్రీయ అవకాశాల్ని వినియోగించుకొని ప్రజలు దేశాన్ని సంపన్నమం చేయాలి. ఎలా కృషిచేయాలో ఎలా అధికాధిక సంపత్తిని సృష్టించాలో ప్రజలకు తెలియజెప్పాల్సి ఉంది అని శ్రీ నెహ్రూ తెలిపారు-

భారీ పరిశ్రమలతో పాటు చేనేతపరిశ్రమ, కుటీరపరిశ్రమ, లఘుపరిశ్రమలు కూడా దేశంలో వెలిపొందాలి. ఈరంగాల్లో దేనిలోనైనా సారే అధికోత్పత్తియే ప్రధాన లక్ష్యం కావాలి. లేకుంటే మన దేశం యీప్రపంచంలో ఇతర దేశాలతో పోటీకి నిలువజాలదు అని నెహ్రూ హెచ్చరించారు-

ఇండియాలో చేనేత పరిశ్రమ పెరిగే అవకాశముంది. కార్మికులు సహకార నూలుమిల్లు స్థాపించుకోడం ముదావహం. ఇదే ప్రయివేటు ఫ్యాక్టరీ అయితే లాభాలు ప్రయివేటు వ్యక్తుల జేబుల్లోకి పోతాయి. అందువల్ల అన్ని మార్గాలకన్న సహకార మార్గం ఉత్తమమైంది సహకార ప్రయోగంలో దోపిడీ విధానం ఉండదు అందుకనే యీ సహకార విధానాన్ని భూమి వ్యవహారంలోను, పరిశ్రమల వ్యవహారంలోను అమలు జరుపాలను కుంటున్నాం. ప్రతిగ్రామంలోను రైతుల సహకార సంఘాలు అవసరం. ఆ తరువాత ఒప్పందాల మీద రితే ఉమ్మడి సేద్యానికి పూనుకోవచ్చు అని శ్రీ నెహ్రూ అన్నారు.

చేనేత కార్మికులందరూ సహకార సంఘాల్లోచేరి లాభపడాల్సిందిగా శ్రీ నెహ్రూ కోరారు.

చేనేత కార్మికులనుద్దేశించి

ప్రధాని నెహ్రూ సమావేశంలోని చేనేత కార్మికులనుద్దేశించి ఇలా అన్నారు:

"మీరంతా యీ చీరాల పరిసరాల్లో నివసించేవారు. అయితే మొత్తం దేశాన్నిగూర్చి మీరు మరువరాదు. దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక భాగం. ఇది గుర్తిస్తే మీరెక్కువ బలపడగలరు. ఈ పరిసరాలకు యీ నూలుమిల్లువల్ల లాభం చేకూరాలనీ మీరు అభివృద్ధికి రావాలనీ కోరుతున్నాను. ఇందువల్ల మీ జీవన పరిస్థితులు బాగుపడి మీ పిల్లలు విద్యావంతులై సత్పౌరులు కావాలని ఆశిస్తున్నాను".

నెహ్రూ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తర్జుమా చేశారు.

ఢాకాలోకు ఛభవృష్టి: ఆర్గురి దుర్మరణం

ఢాకా, అక్టోబర్ 13

తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకాలో గత వారంరోజులుగా ఎడతెగని వర్షాలు పడటంవలన 7870 యిండ్లు కూలిపోయి ఆర్గురు చనిపోయారు ఉత్తర జిల్లాలకు చాలా నష్టం సంభవించినది. 2500 మందికి పైగా నిరాశ్రయులైనారు.

సూరత్‌లో తుఫాన్

సూరత్, అక్టోబర్ 13: సూరత్ పట్టణంలో కూడా నేటిఉదయమంతా ఎడతెగని వర్షంపడింది. 24గంటలలో 124 మిల్లీమీటర్ల వర్షంపడింది. ఫలితంగా పట్టణమంతా జలమయంగా కనిపించినది.

సౌరాష్ట్రలో తుఫాన్

రాజకోట, అక్టో 13- సౌరాష్ట్రలో నేడు తీవ్రమైన తుఫాన్ తలెత్తి నది- పంటలకు చాల నష్టము సంభవించినట్లు భావించబడుతున్నది-చాల పట్టణాలలో వల్లపు ప్రాంతాలు నీటమునిగినవి- అధిక వర్షాలకు భావనగర్, అమరేలి జిల్లాలు బాగా నష్టపడినవి. భావనగర్ పట్టణము నుండి రాకపోకలన్నీ నిలిచిపోయినవి.

మహాగుజరాత్‌కు మహిళాగవర్నర్?

అహ్మదాబాద్, అక్టో 13

ఏర్పడబోయే మహాగుజరాత్ రాష్ట్రానికి ఒక మహిళ తొలి గవర్నర్‌గా ఉండవచ్చునని ద్విభాషాబొంబాయి రాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ నేడిక్కడొక సమావేశంలో అన్నారు.

అన్ని రంగాలలో స్త్రీలు పురుషులకంటె ఎక్కువగా పురోగమిస్తున్నారని, ఏఉద్యోగాన్నయినా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారనీ అయన అన్నారు.

కొంతకాలానికి పరిపాలనా విభాగములో పురుషులకంటే స్త్రీలే ఎక్కువమంది ఉంటేతాను ఆశ్చర్యపడనన్నారు.

ఉమ్మడి సేద్యంలో బలవంతం ఉండదని నెహ్రూ పునరుద్ఘాటన

గ్రామాభ్యుదయం ఉద్యోగాలవలన సాధించబడదు, అందుకు ప్రజలే పూనుకోవాలి

నెల్లూరు బహిరంగసభలో భారత ప్రధాని వివరణ

నెల్లూరు, అక్టోబర్ 13

సేవా సహకార సంఘాలయినా, సమష్టి సేద్యమైనా- మొత్తంమీద భూమి యాజమాన్యం రైతుల క్రిందే ఉండాలనేదే తన అభిప్రాయమని ప్రధాని నెహ్రూ నేడిక్కడొక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. ఏపరిస్థితులలోనూ సమష్టి సేద్యంలో చేరాలని రైతుల్ని నిర్బంధించడం జరగదని స్పష్టం చేశారు.

సహకార పద్ధతిలో సమష్టి సేద్యం అనేది మరో అంశం సేవాసహకార సంఘాలు పనిచేయడం చూసిన తరువాత గ్రామప్రజలే దీనిని పరిశీలించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రతి గ్రామంలో తొలిచర్యగా సేవాసహకార సంఘాలేర్పడాలి అప్పుడు ప్రజలు కోరితే మరో అడుగు ముందుకువేసి ఉమ్మడి సేద్యానికి పూనుకోవచ్చును ఉమ్మడి సేద్యం క్రింద ప్రజలు కొత్తసేద్య పద్ధతుల్ని ప్రయోగిస్తారు- ఆ కొత్త పద్ధతులు చిన్న చిన్న కమతాలలో వ్యక్తిగతంగా రైతులు ప్రయోగించలేరు.

గ్రామాభ్యుదయాన్ని సాధించడానికి గ్రామపంచాయతీ, గ్రామ సహకార సంఘం, పాఠశాల అనే మూడూ ముఖ్యమైనవన్నారు-

పంచాయతీలు, సేవా సహకార సంఘాలద్వారా గ్రామ ప్రజలు తమ ఆర్థిక పరిస్థితిని పెంపొందించుకొనిపాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్లు నిర్మించుకొని పరిశ్రమల్ని అభివృద్ధి పరచగలరు

కేవలం ఉద్యోగులు గ్రామాలలో పనిచేస్తేనే గ్రామ పునర్నిర్మాణం సాధించబడదన్నారు. గ్రామ ప్రజలే పనిచేయాలి. అందుకే పంచాయతీలు, పంచాయతీ సమితులతో కొత్త ఏర్పాటులో గ్రామప్రజలు తమ అభివృద్ధికి తాము కృషిచేసేట్లువారికే అధికారమివ్వబడింది. ఈ విధమైన అధికార వికేంద్రీకరణద్వారా గ్రామప్రజలకు నిజమైన స్వరాజ్యం లభించగలదని, అప్పుడు వారు తమకు తాము యజమానులుగా ఉంటారని శ్రీ నెహ్రూ అన్నారు.

"అందువలన పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల పథకంక్రింద మీకిచ్చే అధికారాల్ని తెలివిగా సద్వినియోగం చేసుకోండి" అని ప్రధాన మంత్రి గ్రామ ప్రజలకు సలహా యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పురోగమనం

ఆంధ్రప్రదేశ్- ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సాధించిన అభివృద్ధికి శ్రీ నెహ్రూ తమ సంతోషం ప్రకటించారు. శిక్షణకు తగు ఏర్పాట్లు కూడ చేయబడ్డాయన్నారు.

ఒక రాష్ట్రంలో సాధించబడిన అభివృద్ధి దేశంలోని యితర ప్రాంతాల సౌభాగ్యానికి కూడ దోహదం చేస్తుందన్నారు. ప్రపంచంలోని యితర దేశాలు సాధించిన అభివృద్ధిని అందుకోడానికి ప్రయత్నించే ప్రజలు తమ జీవన పరిస్థితిని పెంపొందించుకోవాలన్నారు.

గతంలో బ్రిటిష్‌వారు అధికారంలో ఉండగా భారతీయ గ్రామాలు నిర్లక్ష్యం చేయబడినవనీ, వగరాలే అభివృద్ధి చెందినవనీ నెహ్రూ అన్నారు. కాని గ్రామాలలోని పరిస్థితుల్ని బాగుచేస్తేనేగాని దేశం అభివృద్ధి చెందలేదు, అందువలన మనం గ్రామీణ ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపాలి.

సుమారు 2 లక్షలమంది ప్రజలు యీ బహిరంగసభకు హాజరైనారు- తిరుపతికి బయలు దేరేముందాయన అవాధ శరణాలయాన్ని, అంగవికలుర రక్షణగృహాన్ని సందర్శించారు—

చీరాలలో సహకార నూలుమిల్లు భవనానికి శంకుస్థాపనం గావించి ప్రత్యేక రైలులో యిక్కడికి వచ్చిన శ్రీ నెహ్రూకు రైల్వే స్టేషన్‌లో వేలాది ప్రజలు ఘనస్వాగతమిచ్చారు-

ఇక్కడి నుండి శ్రీ నెహ్రూ ప్రత్యేక రైలులో తిరుపతి వెళ్ళారు-

తిరుపతి బహిరంగ సభలో ప్రసంగం

తిరుపతి, అక్టోబర్ 13. ప్రధాని నెహ్రూ నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ సమితుల్ని ప్రారంభించడముద్వారా అధికార వికేంద్రీకరణకు పూనుకొన్నందుకు హర్షం ప్రకటించారు- ఈ వికేంద్రీకరణ వాస్తవమైన స్వయం పరిపాలనకు దోహదం చేస్తుందన్నారు—

ఆంధ్రప్రదేశ్‌లో తన నాలుగు రోజుల పర్యటనను ప్రస్తావించి తాను పాల్గొన్న అన్ని ఉత్సవాలలోనూ పాద్‌నగర్‌లో పంచాయితీ సమితికి ప్రారంభోత్సవం చేయడమే ముఖ్యమైనదన్నారు. కొత్తవ్యవస్థలో గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులకు అధికారాలు దఖలు పర్చబడుతాయన్నారు దేశమంతటికి ఇదే మార్గా యీసమితులు విస్తరించబడుతాయి-

పంచాయితీలు, సహకార సంఘాలు భవిష్యత్తులో త్వరితగతిలో దేశం అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయన్నారు. సహకార సేద్యం వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి దోహదం చేస్తుంది. ప్రయోగాత్మకమైన కారణాల దృష్టితోకూడ అది చాల అవసరం, రైతులుకూడ చాల ప్రయోజనాన్ని పొందుతారు- వారు శాస్త్రీయ పురోగమనంనుండి ఎక్కువగా లాభపడతారు.

అయితే యిలాంటి వ్యవహారాల్ని -ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో- నిర్వహించడానికి పరిణతి చెందిన వ్యక్తులవసరమని శ్రీ నెహ్రూ అన్నారు. పాఠశాలలు, కళాశాలలలో సహకార శిక్షణ తరగతుల్ని ప్రారంభించాలని ప్రధాని సూచించారు- అధికారవికేంద్రీకరణ వలనవెలిగిన బాధ్యతల్ని ప్రజలు గుర్తించాలన్నారు.

తృతీయ ప్రణాళికను రూపొందించే కమిటీ

ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా వివిధపార్టీల నాయకులతో రాష్ట్రప్రభుత్వ నియామకం

హైదరాబాద్, అక్టో 13

ప్రభుత్వానికి ప్రణాళికలను గూర్చి, ముఖ్యంగా రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళికను సిద్ధం చేసేవిషయంలో సలహా ఇవ్వడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘాన్ని అన్ని పక్షాలవారికీ ప్రాతినిధ్యమిస్తూ పునర్నిర్మాణం చేసింది. కొత్త సంఘంలో ఈ దిగువవారు సభ్యులుగా వున్నారు:-

ముఖ్యమంత్రి (అధ్యక్షుడు) ఇతర మంత్రులందరూ, శ్రీయుతులు పి. సుందరయ్య, (ఎం.ఎల్.ఏ) మక్దూం మొహియొద్దీన్, (ఎం-ఎల్-సి-) వై-వి-కృష్ణారావు, రాజబహద్దూరు గౌడ్, (ఎం-పి-) పి-వి-జి-రాజు (ఎం-పి-) డాక్టర్ ఎం- చెన్నారెడ్డి, [ఎం-ఎల్-ఏ] పి- నరసింగరావు, [ఎం- ఎల్- ఏ-] శ్రీమతి భారతీదేవి రంగా, [ఎం-ఎల్-సి-] బి- ఎస్- మూర్తి, (భారతప్రభుత్వ సమాజాభివృద్ధి సహకారశాఖ ఉపమంత్రి.] కొక్కండ లక్ష్మీనరసింహాదొర, (ఎం-ఎల్-ఏ) కల్లూరి చంద్రమౌళి, [ఎం-ఎల్-ఏ] ఎ- సి- సుబ్బారెడ్డి, [ఎం-ఎల్-ఏ] పి-రంగారెడ్డి, ఎం-ఎల్-ఏ- (ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు) గోపాలరావు ఎక్బోటె. [ఎం-ఎల్-ఏ-]కె అచ్యుత రెడ్డి,[ఎం-ఎల్-ఏ] కొండా లక్ష్మణ్. [శాసనసభ డిప్యూటి స్పీకర్] మహ్మద్ మొహియుద్దీన్, [భారత ప్రభుత్వ పౌరవిమానయానశాఖ ఉపమంత్రి] ఎ- ఎల్- నారాయణరావు; శ్రీ[ఎం-ఎల్-సి-] కె- వి- ముత్యాలరావు; [ఎం-ఎల్-ఎ-] అల్లూరి సత్యనారాయణరాజు, [ఎం-పి-] డి- విశ్వనాథ రెడ్డి, [ఎం-పి-] టి- అంజయ్య, [ఎం-ఎల్-ఏ] శ్రీమతి మాసూమా బేగం, [ఎం-ఎల్-ఎ-] శ్రీమతి సి. అమ్మన్నరాజా [ఎం-ఎల్-ఏ-] అద్దేపల్లి సత్యనారాయణమూర్తి [ఎం-ఎల్-ఏ] ఎన్- నరోత్తమరెడ్డి, [ఎం-పి-] బిక్కిని వెంకటరత్నం. [ఎం ఎల్.సి]వి.వి.రాజు[ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ప్రధానకార్యదర్శి] తయబ్జీ (వాణిజ్యమండలి సమాఖ్య అధ్యక్షుడు) పన్నాలాల్ పిట్టీ, వి- రామకృష్ణ, కె- వి- సోమయాజులు. బొబ్బిలి కుమార రాజా, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికలు, అభివృద్ధిశాఖ కార్యదర్శి [సభ్యుడు-కార్యదర్శి].

ఈ సంఘం ప్రణాళికా రచనకు సంబంధించిన స్థూలాంశాలను గూర్చి- అనగా ప్రణాళిక స్వరూపం,అందులో చేర్చదగిన అంశాలు,ప్రణాళిక అమలు జరగవలసిన దశలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అనధికార వర్గాలు, సంస్థలు, వహించవలసిన పాత్ర మున్నగు విషయాలపై ప్రభుత్వానికి ప్రధానసలహాసంఘంగా వ్యవహరిస్తుంది. ఈ సంఘం తృతీయ ప్రణాళికను రూపొందించడానికి అవలంబించవలసిన వైఖరిని, అనుసరించవలసిన విధానాలనుగూర్చి సూచనలు చేయవచ్చు. ఆ తరువాత వార్షిక ప్రణాళికలను, జిల్లా ప్రణాళికలను తయారు చేసే విషయంలోకూడా తగు సూచనలు చేయవచ్చు.

ఈ ఉత్తర్వు తేదీలగాయతు యీ సలహాసంఘం రెండు సంవత్సరముల కాలంపాటుపనిచేస్తుంది. సంఘసభ్యుల పదవీ కాలపరిమితి సంఘ కాలపరిమితితోపాటే సమాప్తం కాగలదు.

ఈ సలహాసంఘం అవసరమైతే ప్రత్యేక పనుల నిమిత్తం ఉపసంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు.

భూకంపానికి కొందరు ప్రజలలో భయోత్పాతం

హయిద్రాబాద్, అక్టో 13

గతరాత్రి 1 గంట ప్రాంతంలో సంభవించిన భూకంపం ఉభయనగరాల ప్రజలలో కొంత భయోత్పాతాన్ని కలిగించినది. కొందరు ఆటూయిటూ కంగారుగా తిరిగారు.

సుల్తాన్‌బజార్‌లోని సుమారు 200 మంది యిండ్లనుండి బయటకువచ్చి పోలీసు స్టేషన్‌కువెళ్ళి అది ఏమిటని ప్రశ్నించారు. పోలీసు అసిస్టెంట్ కమీషనర్ శ్రీ పద్మారెడ్డి, మునిసిపల్ కమీషనర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి అప్పుడక్కడికివచ్చి వారిని కోఠిలోని మృత వీరుల స్మారక విస్తూంభతకు వెళ్ళుమన్నారు, అక్కడ వారు కొంతసేపు కూర్చుండి చాల కొద్దిసేపే భూమి కంపించినదనీ, ఎట్టి నష్టమూ సంభవించలేదనీ సంతృప్తిపడి వెళ్ళిపోయారు.

చాలమందికి భూకంపం సంగతి తెలియదు. బాగానిద్రపోయి ప్రొద్దున పత్రికలలోచూసి విషయం తెలుసుకొన్నారు. 1939 ఏప్రిల్ 19 న ఒకసారి హయిద్రాబాద్‌లో భూమి కంపించినది-

ఇండో-పాక్ తూర్పు సరిహద్దు వివాదాలు

చర్చలకు నేడేపాకిస్తాన్ ప్రతినిధివర్గం ఢిల్లీదాక: పంత్‌తోకూడ సంప్రతింపులు

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ఇండియా పాకిస్తాన్ తూర్పు సరిహద్దు చర్చలలో పాల్గొనేందుకు పాకిస్తాన్ ప్రతినిధివర్గం రేపు సాయింత్రము విమానములో యిక్కడికి రావచ్చు- ఆ ప్రతినిధి వర్గానికి లెఫ్టినెంటు జనరల్ కె-ఎం. షేక్ నాయకత్వము వహిస్తారు-

భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాలు రెండూ అక్టోబర్ 15న హోంమంత్రి పంత్‌ను కలుసుకోగలవు- అక్టోబర్ 15,16 17 తేదీలలో యీ ప్రతినిధి వర్గాలు ఢిల్లీలో చర్చల్ని కొనసాగిస్తాయి- హోంమంత్రిని ఆ సమయములో సంప్రతిస్తారు- ప్రధాని నెహ్రూనుకూడ యీ ప్రతినిధివర్గము కలుసుకోవచ్చును—

భారత ప్రతినిధి వర్గానికి కేంద్రమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నాయకత్వము వహిస్తారు- పశ్చిమ బెంగాల్ అస్సాం అధికారులు, తూర్పు పాకిస్తాన్ అధికారులు పాల్గొంటారు- వీరు యిటీవలనే కలకత్తాలో ప్రాథమిక చర్చలు జరిపారు-

ఈ చర్చలలో పాల్గొనే నిమిత్తం కరాచీలోని భారత హైకమిషనర్ శ్రీ బాజేశ్వర దయాల్ కూడ ఢిల్లీ వచ్చారు- సరిహద్దు వివాదాలు, వీసా సౌకర్యాలు, తూర్పు సరిహద్దుకు సంబంధించిన యితర సమస్యల్ని వారు పరిశీలిస్తారు-

ఢిల్లీలో మూడు రోజుల సమావేశానంతరం ఉభయ ప్రతినిధి వర్గాలూ ఢాకావెళ్ళి అక్టోబర్ 19న అక్కడ చర్చలు జరిపి, అంతిమ చర్చలకు ఢిల్లీ తిరిగి వస్తారు-

నేపాల్ విమాన సర్వీసు

18 వ తేదీనుండి ప్రభుత్వాధీనం

ఖాట్మండు, అక్టోబరు 13

నేపాల్‌లో విమానయాన సర్వీసు నిర్వహించడానికి క్రిందటేడు ఏర్పాటయిన రాయల్ నేపాల్ ఏర్ లైన్స్ మేనేజమెంటును నేపాల్ ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. ఇంతవరకు పని చేస్తున్న ఆడ్‌హాక్ కమిటీ రద్దయి కమ్యూనికేషన్లశాఖ ఆధ్వర్యంలో మరో ప్రభుత్వ కమిటీ ఏర్పాటైంది.

నేటినుండి యీస్వాధీనకరణంతమల్లోకి వస్తున్నది.

నేపాల్ పౌర విమానయానవిభాగానికి అమెరికా ప్రభుత్వం ఐదువిమానాల్ని విరాళంగాఇచ్చింది. అందులో 3 విమానాలు డకోటాలు,మరో రెండు చిన్న విమానాలు. ఇందులో ఒకటి ఇప్పటికే నేపాల్ లో నడపబడుతున్నది.

గాయాలూ, కాల్పులకు రక్షణ కవచం

అట్లాంటిక్ సిటీ [న్యూజర్సీ], అక్టోబర్ 13

గాయాలూ, తీవ్రమైన కాల్పులనూ దూదల చర్మం కప్పి నయం చేయవచ్చునని అమెరికన్ కాలేజి ఆఫ్ సర్జన్స్ క్లినికల్ కాంగ్రెసు సమావేశంలో ఫిలడెల్ఫియా పరిశోధకులు నివేదించారు సర్జికల్‌గా పరిశుభ్రం చేయబడిన గాయంమీద విన్నర్మలమైన దూదల చర్మాన్ని కప్పి, కొబ్బాళ్ళయిన పిమ్మట ఆ రోగి చర్మాన్నే అక్కడ కాటు వేయవచ్చని వారు చెప్పారు. కాల్పులుగల రోగుల చికిత్సలో ఈ విధానంమూలంగా గాయంలో సూక్ష్మక్రిములు చెరగటం తగ్గిపోయిందనీ, శరీరక ద్రవాలు ఎక్కువ కారిపోకుండా అరికట్ట బడినవనీ, నాటు వేసిన తర్వాత త్వరలోనే గుణం కనిపించినదనీ ఆ నివేదికలో తెలియ జేశారు-

అర్జీరియా ప్రజలకు స్వయం నిర్ణయాధికారం

ప్యారిస్, అక్టోబర్ 13

ఫ్రెంచి ప్రధాని డెబె నేడు ఫ్రెంచి జాతీయ శాసన సభలో అర్జీరియాపై మూడు రోజుల చర్చకు ప్రారంభిస్తూ శాంతి ఏర్పడితే స్వయం నిర్ణయాధికారం యిస్తామనే డిగాలీ ప్రకటనను పునరుద్ఘాటించారు.

"విప్లవ కారుల ప్రభుత్వ" ప్రతినిధులతో చర్చలకు తాము సిద్ధమేనని ఆయనన్నారు.

త్రివర్ణపతాకం

ఎర్రకోటపై ఎగురవేసిన నెహ్రూ

ఆకాశవాణి ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 13

ఎర్రకోటపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి ప్రధాని నెహ్రూ ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు- ఆ ప్రసంగ సారాంశం యిదే-

"ఈ పతాకం మన స్వాతంత్ర్యానికి చిహ్నం. ఇది ఎప్పుడూ ఎగురుతూ వుండాలి. ఇది ఎగురుతూ వుండేటట్లు చేయడం మన కర్తవ్యం. ఈ పతాకం ఎగురుతూ వుండేటట్లు చేయడానికి మనం కృషి చేయాలి

బోట్లు మునిగి 16 గురి మృతి

జాలంగి నదిలో దుర్ఘటన

కలకత్తా, అక్టోబర్ 13

నదియా జిల్లాలో కృష్ణనగర్ సమీపాన జాలంగి నదిలో ఆదివారంనాడు రెండు పడవలు మునిగి పోయినందున 16 గురు చనిపోయారు. పదిహేనాలు దొరికాయి, ఇంకా ఆర్గురి కళేబరాలు దొరకలేదు.

ముర్షిదాబాద్ ప్రాంతంలో ఇళ్ళు కూలినందున ఇద్దరు చనిపోయారు.

.....

సమితి ఆర్థిక సాంఘిక కమిటీ

ఇండియా ఉపసంహరించుకోగా జపాన్ ఎన్నిక

న్యూయార్క్, అక్టోబర్ 13

భారత దేశంతో ఆరుసార్లు ఓటింగ్ జరిగినా పోటీ పరిస్థితిలో ప్రతిష్టంభన ఏర్పడి ఉన్నందున తుదకు భారత రక్షణ మంత్రి (శ్రీ) కృష్ణమీనన్ తన ప్రతినిధివర్గం పోటీనుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించినతర్వాత జపాన్ ఐక్యరాజ్యసమితి ఆర్థిక-సాంఘిక కౌన్సిలుకు ఎన్నికైంది.

జనరల్ అసెంబ్లీలో జపాన్‌కు 90 ఓట్లు, ఇండియాకు 9 ఓట్లు వచ్చాయి.

మరో ఐదు ఖాళీలకు ఎన్నికైన ఇతరులు వీరు: బ్రిటన్, బ్రెజిల్, రష్యా, డెన్మార్క్, పోలెండు.

ఆంధ్రదేశచేనేతసహకారసంఘము లిమిటెడ్,
విజయవాడ-2.

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన చేనేత పరికరముల సరఫరాకై సీలువేసిన టెండర్లు తి. 31-10-1959 లోగా చేరునట్లు పంపవలసినదిగా కోరడమైనది.

1. సుమారు 550 మగ్గములు (Sleys):- (a) 64″ పన్నె పట్టువని కొన్ని, 62″ పన్నెపట్టువని కొన్ని, 20s నుండి 60s నెంబర్లు నూలుతో నేయుటకు పనికివచ్చు కోయంబత్తూరు రకం మగ్గములు. ఇవి నాణ్యమైన రంగూను టేకుకర్రతో చేయబడవలెను.
(b) 62″ పన్నెపట్టువి. 80s నుండి 150s నెంబర్లు నూలుతో నేయుటకు పనికివచ్చు కోయంబత్తూరు రకం మగ్గములు. ఇవి నాణ్యమైన రంగూను టేకుకర్రతో చేయబడవలెను.
(c) పై మగ్గములకు అవసరమయిన 3¾″ వ్యాసము (Diametre) కలిగి 6 అడుగుల పొడవుగల గుండ్రనివి, సుమారు 1100 పడుగుదారాలు, గుడ్డదారాలు బాగుగా సీజను చేయబడిన ఇండియా టేకు కర్రతో చేయబడి చివర ల 2″×1¾″ సైజు ఇనుపపొన్నులు బిగించబడినవి కావలెను.
2. 69 పడుగుతోడు హారి జాంటల్ మడతఅసులు:
ఇనుపపళ్ళ చక్రములతో దానంతట అదే అమలువర్పడే విధంగా, కనీసం 40 బాబిన్లతో, రెండుచుట్లు తిప్పుటద్వారా-మూడుచుట్లు తిప్పుటద్వారా 24 గజములు పొడవు వరకు పడుగులుతోడుటకు ఉపయోగపడు మడత అసులు. కొయ్య భాగములు రంగూన్ టేకుతో చేయబడవలెను. ఇనుప ఇరుసు రెండు ప్రక్కల బాల్ బేరింగులతో బిగించవలెను.
3. సుమారు 75 ప్రెస్ మిషనులు:-
12½″×21″×30″ యెత్తుకలిగి వాణ్యమైన టేకుకర్ర. నల్లకర్ర (RoseWood) తో చేయబడినవి. చీరలు, ధోవతులు వగైరా చేనేత వస్త్రములు గట్టిగా నొక్కుటకు ఉపయోగపడు ప్రెస్ మిషనులు.
4. సుమారు 800 పన్నెలు, అచ్చులు:-
48 అం॥ పొడవుకు 32 పుంజములు, 37 పుంజములు గలిగిన జొన్న పన్నెలతో దేశీయ వద్దతిని కట్టబడినవళ్ళుతో పన్నెలు అచ్చులు, అచ్చుకర్రలతోసహా పూర్తి సెట్లు.
పై పరికరముల నమూనాలు మంగళగిరిలోగల మా చేనేత డెవలప్‌మెంటు సెంటరులో చూడవచ్చును.

(సం) టి. గజపతి,
బిజినెస్ మేనేజర్,
విజయవాడ,
తి. 7-10-1959.

వికారిసం॥ఆశ్వయుజ శు॥ తదియోపరి రా 7-4 పూజ, రా 7-24 తె వ 5-38 నుంచి (శాలివాహన శకము: 22-7-1881) 1959 అక్టోబరు 14 బుధవారము

పోటీ స్వభావం

"ఈనాడు గ్రామములందు ఒకవ్యక్తి పందియెకరములభూమికి యజమానికాగా మరొక వ్యక్తి ఒక యెకరమునకు మాత్రమే యజమానిగ వున్నాడు. ఒకడు గొప్ప భూ భామందుగ వుంటే మరొకడు చారెడు నేలకుకూడ నోచు కొనని దుస్థితిలో నున్నాడు. ఒకడు యజమాని, మరొకడు శ్రామికుడు. ఇందువల్లనే గ్రామము ఛిన్నాభిన్నమై పోయినది. పోటీ స్వభావం పెరిగినది."

— వి॥ బా.

గోలకొండ పత్రిక

రిజి. నెం. 3280

1959 అక్టోబర్ 14

బుధవారము

తెలంగాణములో సాంకేతిక విద్యాసౌకర్యాలు

ఈవారము తెలంగాణ ప్రాంతమున రెండు సాంకేతికవిద్యా సంస్థలకు ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ లాంఛనప్రాయముగా ప్రారంభోత్సవము గావించియున్నారు. ఇందులో ఒకటి ఇంజనీయరింగ్ కళాశాల; రెండవది పాలీటెక్నిక్ సంస్థ. ఈ రెండు సంస్థలు యీసంవత్సరము నుండి విద్యాబోధనను ప్రారంభించినవి. ఈ సంస్థలవలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సాంకేతిక విద్యాసౌకర్యాలు అభివృద్ధి చెందినవి. ఇది సంతోషకరమైన సంగతి. ఈ నాడు మనదేశాభివృద్ధికొరకు సాంకేతిక నిపుణుల ఆవశ్యకత ఎంతయోకలదు. ఈ అవసరమును తీర్చుటకొరకు యీరెండు సంస్థలు ప్రయోజనకారులు కాగలవని చెప్పవచ్చును.

ఇందులో మొదటిది వరంగలులో స్థాపితమైన ఇంజనీరింగు కళాశాల. ఇది కేంద్రప్రభుత్వము స్థాపించిన సంస. దేశములో తొమ్మిది ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించవలెనని కేంద్రప్రభుత్వము నిర్ణయించినది. అతొమ్మిది సంస్థలలో మొట్ట మొదటిది వరంగలులోని ఇంజనీరింగ్ కళాశాల. ఈవిధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి యీ కళాశాల లభించుట అత్యంత సంతోషకరమైన సంగతి. ఈ కళాశాల భవనాలకొరకు, పరికరాల కొరకు మరియు ఇతర సాధనసామగ్రి కొరకు సుమారు కోటి రూపాయల వరకు నాన్‌రికరింగ్ ఖర్చు జరిగినది. ఈ ఖర్చును పూర్తిగా కేంద్రప్రభుత్వమే భరించినది. ప్రతి సంవత్సరము యీకళాశాల నిర్వహణకు జరుగు 19 లక్షల రూపాయల ఖర్చులో సగము కేంద్రప్రభుత్వము మరియు మిగిలిన సగము రాష్ట్రప్రభుత్వము భరించగలదు. ఈ కళాశాలలలో ప్రతి సంవత్సరము రెండునూర్ల యేబది మంది విద్యార్థులకు ప్రవేశము లభించగలదు. ఇందులో సగము స్థానాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరియు మిగిలిన సగము స్థానాలు పొరుగు రాష్ట్రాలకు మరియు అస్సాం, కాశ్మీరు రాష్ట్రాలకు కేటాయించబడినవి. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన స్థానాలలో తెలంగాణ ప్రాంతానికి సముచితమైన ప్రాతినిధ్యము లభించవలసిన ఆవశ్యకత కలదు. ఇందుకు అనుగుణమైన ఏర్పాటు జరుగగలదని ఆశించుచున్నాము.

రెండవ సంస్థ వనపర్తిలోని పాలీటెక్నిక్ సంస్థ. మహబూబ్ నగరం జిల్లాలో ఇది రెండవ పాలీటెక్నిక్ సంస్థ. మొదటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో యేర్పాటు కాకముందు మహబూబ్ నగరములో స్థాపించబడియుండెను. మహబూబ్ నగర్ సాంకేతిక విద్యా సంసకు వనపర్తి రాజాగారైన శ్రీ రామేశ్వరరావుగారు తమ భవనాలను దానముగా యిచ్చియుండిరి. వనపర్తిలో యీ సంవత్సరము స్థాపితమైన పాలీటెక్నిక్ సంస్థ అవతరణకు పూర్తిగా రాజా రామేశ్వరరావుగారి ఔదార్యమే ప్రధాన కారణమైయున్నది. ఈ పాలీటెక్నిక్ సంస్థకు తమ భవనమును (దాదాపు అయిదు లక్షల విలువ చేయు వనపర్తి రాజప్రాసాదము) మరియు ఒక లక్ష ఇరువదియైదు వేల రూపాయలను శ్రీ రామేశ్వరరావుగారు విరాళముగానిచ్చి యున్నారు. ఈ భూరి విరాళము అత్యంత ప్రశంసనీయమైయున్నది. ఈ విధముగా వనపర్తి పాలీటెక్నిక్ సంస అవతరణకు కారణభూతులైన శ్రీ రామేశ్వరరావుగారు ఆంధ్ర ప్రజానీకానికి అభినందనీయులయినారు.

వనపర్తి పాలీటెక్నిక్ సంస్థలో నూటయిరువది మంది విద్యార్థులు ప్రతి సంవత్సరము ప్రవేశము పొందు అవకాశము కలదు. ఈ సంస్థలో ప్రవేశము తెలంగాణాకు గాని, ఆంధ్రప్రదేశ్‌కు కాని పరిమితము కాదని తెలియుచున్నది. ఈ సంస్థకు కేంద్రమునుండి ఎనమిది లక్షల ఇరువదియైదు వేలు మరియు రాష్ట్ర ప్రభుత్వమునుండి రెండు లక్షల ఇరువదియైదు వేలు లభించుట ప్రశంసనీయము. ఈవిధముగా యీ రెండు సంస్థల అవతరణతో మన రాష్ట్రమున మరియు తెలంగాణ ప్రాంతమున సాంకేతిక విద్యా సౌకర్యాలు కొంత అభివృద్ధి చెందినవి. ఈ సంవత్సరము వరంగల్ నగరములో రాష్ట్రప్రభుత్వము ఒక వైద్య కళాశాలనుగూడ స్థాపించినది. తెలంగాణము సర్వవిధాల వెనుకబడిన ప్రాంతము. ఈ ప్రాంతమును అభివృద్ధి చేయవలసిన అవసరము ఎంతయో కలదు. సాంకేతిక విద్యా సౌకర్యాలు యీ అభివృద్ధికి ప్రధాన పాతిపదికలు కాగలవు. తెలంగాణ జిల్లాలలో ఒక పశు వైద్య కళాశాల, ఒక వ్యవసాయ కళాశాలకూడ స్థాపితము కావలసిన అవసరము కలదు. వరంగల్ నగరములో సులభముగా ఒక న్యాయ కళాశాలను స్థాపించు అవకాశము కలదు. రాష్ట్ర ప్రభుత్వము ... అవసరాలను గమనించి, తగు యేర్పాటులు చేయుటకు కృషి చేయగలదని ఆశించుచున్నాము.

సమితి అజెండాలో టిబెట్ చేర్పు

అనుకూలంగా 43, ప్రతికూలంగా 11 ఓట్లు: ఇండియా ఓటింగ్‌లో పాల్గొనలేదు

న్యూయార్క్, అక్టో 13

ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రోత్సాహపరిచే అంశంగా టిబెట్ సమస్య ప్రతిపాదింపబడుతున్నదని రష్యా యెంత వ్యతిరేకించినా త్రోసిపుచ్చి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అజెండాలో టిబెటుసమస్యను చర్చకు తీసుకొంటూ గతరాత్రి నిర్ణయించబడింది. ఐర్లెండు-మలయాల ఈ ప్రతిపాదన ఓటింగ్‌లో ఇండియా పాల్గొనలేదు.

సోవియటు డిప్యూటి విదేశాంగ మంత్రి వాసిలీ కుజెనెట్సోవ్ మాట్లాడుతూ వివిధదేశాలమధ్య సంబంధాలు బాగుపడుతున్న రోజులలో ప్రచ్ఛన్న యుద్ధవిధానాన్ని కొనసాగించే వ్యవహారాలను ఈ సమావేశంలో ప్రోత్సహించడం తగదనీ శాంతిఆటంకంగా కలిగే విషయాలన్నింటినీ దూరానికి త్రోసివేయాలనీ అన్నాడు.

ఇందుకు జవాబిస్తూ అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జు "ఇలా ఎక్కడ చెడుఉన్నా ప్రచ్ఛన్న యుద్ధం పర్వడుతుందన్న భయంతో నిర్లక్ష్యపరచి ఊరుకుంటే ప్రపంచ యుద్ధమే ముంచుకువస్తుందనీ సమితి ఆలాంటి విధానాన్నే అవలంబిస్తే చిన్న రాజ్యాలనిక భగవంతుడే కాపాడాలనీ అన్నాడు.

టిబెటు సమస్యను అజెండాలో చేర్చాలి అన్న ప్రతిపాదనకు 43 ఓట్లు అనుకూలంగా వచ్చాయి. 25 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు అజెండాలో చేర్చరాదు అన్న ప్రతిపాదనకు 11 ఓట్లువచ్చాయి, ఇండియా ఓటు చేయలేదు. ఇథోపియా, ఇజ్రాయిల్‌లు హాజరుకాలేదు.

ఇండియా ఓటింగ్‌కు హాజరు కాకపోవడంకన్న హాజరై కూడా ఓటు చేయకపోవడం మరింతవిశేషచర్చగా ఉన్నదనీ పలువురు సమితి ప్రతినిధులు ఆశ్చర్యపరిచిందనీ తెలుస్తున్నది. ప్రతిపాదన గెలిచినప్పటికీ 25 రాజ్యములు హాజరుకాకపోవడం ఐర్లెండ్-మలయా ప్రతినిధుల్ని కొంత నిరుత్సాహ పరిచింది.

టిబెటు సమస్యను సమితి చర్చించాలని సౌహార్ద్ర సంఘం ఈవరకే అభిమోదించిన్న విషయం పాఠకులెరిగినదే.

భారతీయ రచయితల జాతీయ సమాఖ్య

ఉర్దూ సాహిత్య సమావేశం

హైదరాబాద్, అక్టో 13

11-10-59 తేదీ ఆదివారం [విజయ దశమి] సాయంత్రం 6.30గంటలకు "భారతీయ రచయితల జాతీయ సమాఖ్య" వైపున శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ సమాఖ్య అధ్యక్షులవారి అధ్యక్షతన మోజంజాహీ మార్కెటు సమీపపు "అలీకుటీరము" నందు ఒక ఉర్దూ సాహిత్య సమావేశము జరిగినది.

ప్రముఖ ఉర్దూరచయిత సాహితీవేత్త అయిన శ్రీ ఖాజీఅబ్దుల్ వదూద్ మరియు శ్రీనగర్ విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్ శ్రీ హామిదీ కశ్మీరీ గార్ల గౌరవార్థం నిర్వహింపబడిన ఈసమావేశమందు పలువురు స్థానిక కవులు రచయితలు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

ఆరంభంలో శ్రీ పూరన్‌చంద్ పాకీరుగారు [మిలాప్ ఎడిటర్] సమాఖ్య ప్రధాన కార్యదర్శిగారు తమ స్వాగతోపన్యాసంలో ఖాజీ గారిని, ప్రొఫెసర్ గారలను సభికులకు పరిచయము చేస్తూ ఉర్దూ సాహిత్యంలోని ప్రత్యేక శాఖలలో వారికున్న అభిరుచిని సూచించారు.

శ్రీ ఖాజీ అబ్దుల్ వదూద్ గారు "ఉర్దూ సాహిత్యం- దాని యందలి వేదాంతతత్వం మరియు లౌకిక పాత్రి ముఖ్యములు"ను వివరిస్తూ సుదీర్ఘంగా ఉపన్యసించారు. సినలయిన సాహిత్యపు స్వరూపాన్ని వ్యాఖ్యానించారు. తరువాత ప్రొఫెసర్ హామిదీ కశ్మీరి గారు ఉర్దూలో తమ కథానిక నొకదానిని చదివి వినిపించారు. తరువాత కొన్ని "ఘజల్" రూపక కవితలను పాడారు.

తరువాత కార్యక్రమం పలువురు స్థానిక ఉర్దూ కవుల కవితాగానంతో నిర్విఘ్నంగా సుమారు గంటసేపుకొనసాగి ముగిసింది.

సమావేశానంతరమున నవాబ్ శ్రీ జాహిర్ అలీ ఖాన్ [సమాఖ్య ఉపాధ్యక్షులు] గారు సమాఖ్యవైపున అతిథులందరికీ కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

కృష్ణాజిల్లాలో పంచాయత్ సమితులు

14 బ్లాకులలో ఏర్పాటునకు ఆదేశం

విజయవాడ, అక్టో 13

కృష్ణాజిల్లాలోని ఈదిగువ బ్లాకుల్లో పంచాయత్ సమితుల యేర్పాటునకు రాష్ట్రప్రభుత్వం ఆదేశమిచ్చింది:

స్టేజ్ 1 బ్లాకులు: అవనిగడ్డ, కంచికచెర్ల, మైలవరం, మోటూరు, నందిగామ, గన్నవరం, వీరవల్లి, కైకలూరు, గూడూరు, బంటుమిల్లి.

స్టేజ్ 2 బ్లాకులు: నూజివీడు, ముసునూరు, తిరువూరు, విస్సన్నపేట.

ఈ నెలాఖరులోగా పంచాయత్ సమితుల సభ్యులు, అధ్యక్షుల ఎన్నికలు పూర్తి కాగలవు.

భారత సరిహద్దులు: చైనా వ్యతిక్రమణ

ప్రశ్నలకుజవాబిచ్చేందుకు రష్యా రాయబారి మనస్థితి బాగాలేదట

ఖిలాయ్, అక్టో 13

భారతసరిహద్దులను గురించి చైనావారి వ్యతిక్రమణను గురించి విలేఖరులు వేసిన ప్రశ్నలకు జవాబివ్వడానికి రష్యా రాయబారి ఐ-పి-బెనెడిక్టోవ్ నిరాకరించాడు. ఈ విషయంమీద శాంటెట్టి ప్రశ్నలకుగాని జవాబు ఇవ్వడానికి మానసికంగాసిద్ధంగాలేనని అతడు చెప్పాడు.

నిన్న ఖిలాయ్ సదనంలో జరిగిన ఉత్సవ సందర్భంగా బెనెడిక్టోవ్ విలేఖరులను కలిశాడు.

బ్రెజ్‌నేవోవర్, కృశ్చేవ్‌ల మధ్య సమావేశాన్ని గురించి ప్రస్తావించి బెనెడిక్టోవ్ అనుకున్నంతకన్న ఉభయుల సమావేశ ప్రయోజనం అధికముగా లభించిందనీ ఇంకా కొన్ని విషయాలు వివరించుకోవలసి ఉన్నప్పటికీ శిఖరాగ్ర సమావేశాన్ని గురించి అమెరికా ప్రజలు చాలా ఆశాజనకంగా ఉన్నారనీ పేర్కొన్నాడు.

గత నెలలో ప్రకటింపబడిన రష్యా ఋణంవలన భారత పారిశ్రామికీకరణము వేగవంతంగాసాగగలదన్నాడు ఈఋణం వలన దేశంలో సూనెకర్తాగారాలు యేర్పాటవుతాయి. అందువలన ఇండియా సామ్యవాద వ్యవస్థ రేక దేశాల కంపెనీల ప్రాబల్యం తగ్గగలదని బెనెడిక్టోవ్ ఆశించాడు.

గనులశాస్త్రం, భూగర్భ శాస్త్రాలలో ప్రత్యక్ష శిక్షణ

భారత గనుల సమాచార కార్యాలయం ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టో 13

గనులశాస్త్రం, భూగర్భ శాస్త్రాలలో పట్టభద్రులకూ, పోస్టుగ్రాడ్యుయేట్లకూ భారతగనులసమాచారకార్యాలయం ప్రత్యక్ష శిక్షణను ఏర్పాటు చేస్తున్నారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ శాలూకు ప్రత్యక్షశిక్షణ స్టయిఫండు పథకంక్రింద ఈ శిక్షణఇస్తారు- ఇందు నిమిత్తం 20 స్కాలర్‌షిప్పులు కేటాయించారు- శిక్షణ కాలము ఒక ఏడాది.

అభ్యర్థులు ఇండియన్ స్కూలు ఆఫ్ మైన్సు యొక్క గనుల శాస్త్రం లేక భూగర్భశాస్త్రం డిప్లొమానుగాని కాశీ విశ్వవిద్యాలయం యొక్క లేక అట్టి యితర విద్యాసంస్థ గనులశాస్త్రములో బి-యస్సి- డిగ్రీని గాని, భూగర్భ శాస్త్రంలో యం-యస్సి- డిగ్రీని గాని పొందిఉండాలి.

ఎంచుకున్న అభ్యర్థులకు నెలకు 150 రూపాయలు స్టయిఫండు ఇస్తారు శిక్షణకాలంలో వారికి రైలు ప్రయాణాలకయిన నిసలు ఖర్చు ప్రభుత్వ పరికరాల రవాణా ఖర్చులు ఇస్తారు.

...—

సూర్యతేజస్సు పోటీలు

నిజామాబాద్, అక్టో 13

స్థానిక సర్వోదయ సంఘం గాంధీ జయంతినాడు సూర్యతేజస్సు పోటీలు నిర్వహించింది. దీనిలో 90 మంది పాల్గొన్నారు. జిల్లా మున్సిఫ్ శ్రీ గోవిందరావు అధ్యక్షత వహించారు- ఈ పోటీ గంటలోపల నిర్వహించబడింది. బహుమతులు పొందినవారు వీరు:

కరుసుంటి [2 గుండెల 360 హాంకులు], చిలకమ్మ [1 గుండె], ఖుర్షీదా బేగం [2 గుండెల 40 హాంకులు], జయమ్మ [1 గుండె 84 హాంకులు].

రోదసియాత్రచేసి భూమికి తిరిగి వచ్చే సమస్య

ప్రపంచంలో ఒక సోవియట్ శాస్త్రజ్ఞుని అభిప్రాయం

మాస్కో, అక్టోబర్ 13

చంద్రమండలంచుట్టూ పరిభ్రమించి రాకెట్ భూమండల సమీపానికి తిరిగి రావడం, రోదసియాత్రచేసి భూమికి తిరిగి వచ్చే సమస్యాపరిష్కారంలో మొదటి మెట్టని సోవియట్ దేశ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు కరస్పాండింగ్ సభ్యుడు, సుల్కోవో నక్షత్ర వేధశాల డిప్యూటి డైరెక్టరు అయిన మిఖాయిల్ ఫాన్ ఖ్వెరెన్ "కోమ్సొమోల్స్కయా ప్రావ్దా"లో వ్రాస్తూ తెలియజేశారు. చంద్రమండలంచుట్టూ రాకెటు తిరిగి రావడంవల్ల ఇంతవరకూ మనకు తెలియనటువంటి చంద్రమండలపు ఆవలివైపు విషయాలకు సంబంధించిన సమాచారం లభిస్తుంది.

సూర్యమండలం లేదా ఇతర అంతరిక్ష గోళాల గురుత్వాకర్షణ శక్తి వినియోగింపబడినప్పుడు లభించే స్వేచ్ఛాగమనం, అనగా జడత్వ ధర్మాన్ననుసరించి [ఇనెర్షియా] లభించే గమనం రోదసీ యాత్రకోసం వినియోగింపబడుతుంది. రాకెటును ఎగురవేయడానికీ, దానిని కక్ష్యలో ప్రవేశపెట్టడానికీ మాత్రమే ఇంధనం వినియోగపడుతుంది.

అంతరిక్ష గోళాల కదలిక, పరిభ్రమణల విషయాలను గురించి పరిశోధనలను జరిపే విజ్ఞాన శాస్త్రవేత్తలకు గూడా యీరాకెటు అందజేస్తున్న సమాచారం ఆసక్తి దాయకంగా ఉంటుంది. భూమండలానికి 5 10 వేల కిలోమీటర్ల దూరంలో నీచస్థాయి ఉండేటటువంటి కృత్రిమ ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టడంకూడా ఆసక్తి దాయకంగా ఉంటుంది. అటువంటి కృత్రిమ ఉపగ్రహం కొన్నివేల సంవత్సరాలవరకూ రోదసిలో ఉంటుంది అది అనేక విషయాలను గురించి కచ్చితమైన సమాచారాన్ని అందజేయగలుగుతుంది.

పారిశ్రామికాభివృద్ధికి విద్య అవసరం

విజయవాడలో ప్రధానినెహ్రూ వివరణ

విజయవాడ, అక్టోబర్ 13

ఆర్థికంగా లభివృద్ధి పొందిన ప్రతి దేశంలోను నిర్బంధ విద్యాబోధన కలదని ఇది పారిశ్రామిక అభివృద్ధికి అవసరమని ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ అన్నారు.

విద్య పారిశ్రామిక ప్రగతికి పునాది వంటిది. దీనిపై ఖర్చు తగ్గించి పారిశ్రామికీకరణకై ఎక్కువ మొత్తాన్ని ఖర్చు పెట్టాలనడం విషయ పరిజ్ఞానం పరిగా లేక అనడమే కాగలదు అని గూడా వివరించారు.

దేశంలోని ద్రవ్యోల్బణ పరిస్థితిని ప్రస్తావిస్తూ మోటార్ కార్లు ఇతర వినోద వస్తువుల ధరలు పెరిగితే ఏమంత ఇబ్బంది లేదు కాని ఆహారం వస్త్రములాంటి అవసరవస్తువుల ధరలు పెరగరాదన్నారు నెహ్రూ. ప్రజలు ఆహార అలవాట్లలో మార్పులు తెచ్చుకోవాలని సూచించారు. ఇండియా పాకిస్తాన్‌లు పూర్వంవలె యథాప్రకారంగానే ఉన్నాయన్నారు. బహుశః జరిగితే కొద్దిమేరుగు కాన్పిస్తుండవచ్చునన్నారు.

...—

రిండెర్ పెస్టు నిరోధక పథకం

హైదరాబాద్, అక్టోబర్ 18

ఆదిలాబాదు, కరీంనగరం జిల్లాలో రిండెర్ పెస్టు నిరోధక పథకం క్రింద 1959 సెప్టెంబర్ నెలలో అధిక వర్షాలవల్ల తరచుగా పనికి అవరోధం ఏర్పడినప్పటికీ బాగానే కృషిజరిగింది. ప్రత్యేక జట్టులు ఆదిలాబాద్ జిల్లాలలో తమపని పూర్తిచేసుకున్న తరువాత కరీంనగరం జిల్లాకు తరలి వెళ్ళినవి. రిండెర్ పెస్టు నిరోధక పథకం క్రింద పనిచేస్తున్న ప్రత్యేక జట్టులు 1,57,920 పశువులకు టీకాలు వేసినవి. వీటిలో కలువుకొని ఇప్పటివరకు టీకాలు వేసిన పశువుల సంఖ్య 1,81,542 వరకు పెరిగింది. కరీంనగరం జిల్లాలోని కరీంనగరం, హుజూరాబాదు, జగిత్యాల, మెట్పల్లి తాలూకాలలోనూ, ఆదిలాబాదు జిల్లాలోని లక్సెట్టిపేట తాలూకాలలోను ఈ నెలలో పని జరిగింది.

వరదలు, ప్రమాదాలు

భాగల్పూర్, అక్టో 13

గత వారంలో అధిక వర్షాలకు తుఫాన్‌కు భాగల్పూర్ జిల్లాలో 15,000 యిండ్లు కూలిపోవడమో, తీవ్రంగా నష్టపడటమో జరిగింది- ముగ్గురు వరదలలో చనిపోయారు.

వాగపూర్ జిల్లాలో జరిగిన రెండు లోటు ప్రమాదాలలో 16 గురుకొట్టుకొనిపోయారు-

త్వరలోనే ప్రత్యేక మహారాష్ట్రంఏర్పాటు

కొల్హాపూరులో శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

కొల్హాపూర్, అక్టో 13

మహారాష్ట్రభాష మాట్లాడే ప్రజలయొక్క ప్రత్యేకరాష్ట్రం త్వరలో ఏర్పడగలదని, అది ఆదర్శప్రాయమైన రాష్ట్రం కాగలదని తాము తలుస్తున్నట్టు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించారు.

జాతి జీవితంలో ప్రస్తుత సమయం చాలా క్లిష్టమైనదని లక్షలాది ప్రజల త్యాగాలు కష్టించి పనిచేయడం పైనే జాతి ప్రగతి ఆధారపడి ఉండగలదని ఇక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు- దేశసమష్టి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక మరియు ప్రాంతీయ ప్రయోజనాల పరిమితం చేసుకోవాలని సలహా ఇచ్చారు-

కమ్యూనిస్టు పార్టీ విధానాలను కార్యక్రమాన్ని విమర్శిస్తూ ఈ పార్టీ ప్రజలను ఎక్కడికి తీసుకొని పోదలుస్తున్నదో దురూహ్యమని అన్నారు- 1942 ఉద్యమంలో కమ్యూనిస్టులు ఎట్టి పాత్ర వహించినది అంతా ఎరుగుదురు; ఇప్పుడు వారి పరివర్తన ఎట్టిదో మనం ఎరుగనిది కాదు అని అన్నారు-

—...

ఇండియాకు పాకిస్తాన్ యివ్వాల్సిన ఋణం

అక్టోబర్ 15 నుండి చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 13

దేశ విభజనానాటి ఋణాన్ని గురించి చర్చలు జరపడానికి భారత, పాకిస్తాన్ ఆర్థిక శాఖాధికారులు అక్టోబర్ 15వ కరాచీలో సమావేశమౌతారు.

తమకు రు- 300 కోట్లు రావాలని ఇండియా అంటే రు- 180 కోట్లు మాత్రమేనని పాకిస్తాన్ అంటున్నది- 1957లో పాకిస్తాన్ రు-100 కోట్లే అనేది-

భారత ప్రతినిధివర్గానికి ప్రత్యేక కార్యదర్శి శ్రీ రంగాచారి నాయకత్వం వహిస్తారు-

నిమ్నజాతుల వారి బేసిక్ విద్యకొరకు వెయ్యికిపైగా సంసలు

రాష్ట్రాలలో తెరవబడిన వైనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

షెడ్యూలు జాతుల బేసిక్ విద్యకొరకు రాష్ట్రాలలో వెయ్యికిపైగా సంస్థలు తెరవబడినవని ఒక అధికార ప్రకటకలో తెలియజేయబడింది.

ఈ సంస్థలు రెండు విధాలు: ఆశ్రమాలు, సేవాశ్రమాలు ఆశ్రమ పాఠశాలలో వసతి సౌకర్యం కూడ ఉంటుంది. వడ్రంగం, నేత, కుట్టు, వ్యవసాయం మున్నగు వాటిపై అక్కడ శిక్షణ గరపబడుతుంది. అన్ని ఖర్చుల్ని ప్రభుత్వమే భరిస్తుంది- సాధారణ విద్యతోబాటు నూలువడుకుట, తోటపనిపై సేవాశ్రమాలలో శిక్షణ యివ్వబడుతుంది. విద్యార్థులకు వస్త్రం, పుస్తకాలు, నూలువడికే పరికరాలు మున్నగునవి ఉచితంగా ఇవ్వబడుతాయి.

భువనగిరి పాంతంలో గూడా భూకంపపు తాకిడి

హైదరాబాద్, అక్టో 13

నిన్నరాత్రి హైదరాబాద్ నగరంలో కాన్పించిన భూకంపపు తాకిడి భువనగిరి దాని పరిసర గ్రామాలలోకూడా కాన్పించినదని ఇక్కడికి వార్తలు అందాయి. భువనగిరిలో 12 వ తేదీ రాత్రి 12-45 నిమిషాలకు ఒక సెకండు పాటు భూమి కంపించినది తలుపులు కిటికీలు కదలినవి కొన్ని ఇండ్లలో సామాను క్రింద పడినది. భూమి ప్రకంపనల ఒక భువనగిరిలోనే కాక అనంతారం, పైడిపల్లి, గూడూరు, అమ్మాపురం, అవాజ్‌పురం, నందనం, చేకుల సోమారం, లీలీనగరం, ఆలేరు, యాదగిరిగుట్ట, వంగపల్లి నందు గూడా కాన్పించినదట.

ఉపాధ్యాయుల వేతనాలు

భువనగిరి తాలూకాలోని 500 ఉపాధ్యాయుల వేతనాలు సకాలంలో అందడం లేదని తెలుస్తున్నది గతనెల 10 వ తేదీన పంపబడిన వేతనాల బిల్లులు ఇంతవరకుమంజూరుకాలేదట. ఈ సాన్నానికి డి. టి. ఓ. ఆఫీసువారే కారణమని ఉపాధ్యాయవర్గాలుసూచిస్తున్నాయి.

కేరళలో కేసులఉపసంహరణ

త్రివేండ్రం, అక్టో 13

న్యాయస్థానాలఅనుమతితో ఉద్యమ సందర్భంగా కేరళలోని రాజకీయ నాయకులపైన వార్తా పత్రికల వారిపైన పెట్టబడిన కేసులు ఉపసంహరించుకోబడుతున్నాయని ఒక అధికారప్రతినిధి అన్నారు. అభ్యంతరకర ఉపన్యాసాలు చేసినందున, వార్తలుప్రచురించినందున 53 గురిపై కేసులుంచబడ్డాయి-ఇప్పుడిల్లా కేసులున్నవారిలో పట్టంతాను పిళ్లై, గోవింద మీనన్, మన్నాత్ పద్మనాభన్, ఆర్- శంకర్ వనంపల్లి గోవిందమీనన్‌లు ఉన్నారు- మరో పదివేల మందిపై పికెటింగ్ హింసా కృత్యాల కేసులున్నాయి- వాటిలో 2700 కేసులు ఉపసంహరింపబడుతున్నాయి. మిగిలినవి ప్రభుత్వాలోచనలో ఉన్నాయి-

సముద్రంలోవున్న బాకూ నూనెగనులు

భారతీయ ప్రతినిధుల సందర్శన

బాకూ, అక్టో 13

విదేశ ఆర్థిక సంబంధాల ప్రభుత్వ సంఘం వారి ఆహ్వానంపై సోవియటు దేశానికి వచ్చిన భారత ప్రతినిధుల బృందం ఇటీవల సముద్రంలోగల నూనెగనులను సందర్శించారు. బాకూ నూనె శుద్ధికర్మాగారంలో జరిగే పారిశ్రామిక ప్రక్రియలను తెలుసుకున్నారు- అజెర్‌బైజాన్ నూనె పరిశ్రమ ఉన్నత స్థాయిని ఆయన ఎంతో ప్రశంసించి, దానికి అత్యధికంగా యంత్రసామగ్రి వుండడం గమనించారు- .....

త్రవ్వకాలలో బయటపడిన మధ్యఆసియా ప్రాచీన పట్టణం

స్టాలినాబాదు, అక్టో 13

ఉజ్బెక్ పురావస్తు శాస్త్రజ్ఞులు బుంజికత్

నాటకాల్లోని "గిలక సంగీతం"

అంతరించాలని హరిప్రసాదరాయ నాటకోత్సవంలో శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ప్రస్తావన

(స్వ. వి)

గుంటూరు, అక్టో 13

"ఇప్పటి నాటకాలు చూస్తుంటే ఇవి నాటకాలా పాటకచ్చేరీలా అని పిస్తున్నవి. ఎప్పుడు ఈ పరిస్థితి మారుతుందో చెప్పలేం. సంగీతము గూడా ఏ కేలగానింకా కొంచెం రక్తి గట్టడనే భావంతో నాటకాల్లో సంగీతాన్ని తోడించారు. అంతేగాని' అసలు నాటకాలలో సంగీతానికి ప్రసక్తేలేదు. కొంచెము పద్యం త్వరత్వరగా పూర్తి చేసి ఇంకా ఆతర్వాత రాగాలాపన చేస్తారు. ఈ ఆలాపనకు ఒక హద్దూలేదు. ఒక నియమం లేదు. అరవవాళ్ళు ఈనాడు మనల్ని చూసి తమ నాటకాలలో పద్యాలుపెడుతున్నారు. వారివిఎంతో బాగుంటున్నవి. పద్యం పాడే విధము తెలుగు వారికి తెలిసినట్లు మరొకరికి తెలియదు. కానివాస్తవానికి ఈనాడు పరిస్థితి తారుమారయింది. మార్గదర్శకులుగా ఉండవలసిన మనము నానాటికి దిగజారి పోతున్నాం. ఈ విపత్కర పరిస్థితి తొలగిపోవాలి" అని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, ఆంధ్ర విజ్ఞాన లలిత కళా పరిషత్ వారు ఏర్పాటు చేసిన నాటక శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ అన్నారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు స్వాగతవచనాలు పలికారు. సభాకార్యక్రమం శ్రీయుతులు రావిపూడి మస్తాన్ రావు, శేషగిరిరావు సోదరుల నాదస్వరకచ్చేరీతో ఆరంభమైనది.

ఆంధ్ర నాటక పితామహ స్వర్గీయ శ్రీహరిప్రసాదరావు స్మృతిచిహ్నంగా, పరిషత్తువారు ప్రతిసంవత్సరమువలె ఈ ఏడు గూడా నాటక కళోత్సవాలను ఏర్పాటు గావించారు.

శ్రీ ఏకాఆంజనేయులు హరిప్రసాదరావు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, హరిప్రసాదరావు హృదయం గలవడుడు అనీ, హాస్యరసాన్నిగూడా అద్భుతంగా ఒప్పించగలిగినారనీ, సాహిత్యానికే నాటకాల్లో అత్యధిక స్థానం గలదని స్వర్గీయ ప్రసాదరావులో కానికి ఋజువుచేసినారనీ అంటూ ఆయన ఆత్మ శాంతికై అశ్రురాంజలి ఘటించారు.

అనంతరం శ్రీ సింగరాజు నాగభూషణం మాట్లాడుతూ, స్వర్గీయ హరిప్రసాదరావు పద్యం, వచనం, పాట - వీటిని చదవటంలో ఆయనకు ఆయనే సాటి అనీ, పద్యం చదవటం బ్రహ్మాండంగా పూర్తిచేస్తారనీ, ఈ నాటి నటులు, రానున్న తరాలవారు స్వర్గీయ హరిప్రసాదరావు అడుగు జాడల్లో నడిస్తే ఆయన ఆత్మకు శాంతిచేకూరినట్లు కాగలదని అన్నారు.

సుప్రసిద్ధ నటులు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి మాట్లాడుతూ, హరిప్రసాద్ రావు దగ్గర నాయకప్రాతకు ఉండవలసిన అన్నిలక్షణాలూ ఉన్నవనీ, బహుశ ఆయన నాయక లక్షణాలతోనే పుట్టారేమోనని తాము భావిస్తున్నామనీ అన్నారు.

శ్రీపులిపాటి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ దినదినాభివృద్ధి కాపడిన నాటక కళ ఈనాడు క్షీణించి పోతున్నదనీ, కంట్రాక్టు నాటకాల రాకతో ఈ రకమైన దుస్థితి పట్టిందనీ, క్రమశిక్షణ, కట్టుబాటుగల నటులు, నాటక సంఘాలు ముందుకు వస్తే వాలనీ అన్నారు. స్వర్గీయ హరిప్రసాదరావు పద్యం ఎలా పాడాలో ఆ నాడు చెప్పక పోయినట్లయితే ఈనాడు మనకు తెలిసేదికాదని అన్నారు.

అనంతరం శ్రీ బండారు రామస్వామి హరిప్రసాదరావు నుగూర్చి వ్రాసి పంపిన 'బాష్పాంజలి' ని శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు చదివారు.

అనంతరం నాటక కళాశాల తరగతులను లాంఛన ప్రాయంగా శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు తెరచారు. శ్రీ సింగరాజు నాగభూషణరావు ప్రధానాచార్యులుగ నియమింపబడిరి. రాత్రి హరిశ్చంద్ర నాటకం వేశారు.

శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు వందన సమర్పణతో హరిప్రసాద్ రాయ నాటక కళోత్సవాలు పూర్తి అయినవి.

సంగీత గురుకుల స్థాపన

"ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు కొన్ని చోట్ల గురుకులాలను ఏర్పాటుచేసి సంగీతంలో ఉన్నత విద్య నేర్పించటానికి కృషి చేస్తున్నారు. ఈ మధ్య విజయవాడలో శ్రీ చిలకలపూడి వేంకటేశ్వర శర్మగారి ఆధ్వర్యాన ఒక గురుకులాన్ని ఏర్పాటుచేశాం. అలాగే ఈనాడు గుంటూరులో గూడా సుప్రసిద్ధ సంగీత విద్వాంసులయిన శ్రీ టి. వి. సి. వి. నారాయణాచార్యులుగారి ఆధ్వర్యాన ఒక సంగీత గురుకులాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఇది చాలా సంతోషకరమైన విషయం" అని శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు సంగీత గురుకులానికి ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

శ్రీ దేశరాజు హనుమంతరావు సభాధ్యక్షత వహించారు. శ్రీయుతులు తూములూరి నాగభూషణం, వావిలాల సోమయాజులు ఈ గురుకులం ఆశయాదర్శాలను ప్రశంసించారు.

అరండేలుపేట మండల కాంగ్రెస్

గుంటూరు అరండేలుపేట మండల కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ భట్రాజు కృష్ణమూర్తి ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

శ్రీ చావలి సోమయ్య, శ్రీమతి బాపట్ల దయామణి, షేక్ మీరాసాహెబ్ సభ్యులుగా కోఆప్టు చేసుకోబడినారు. కార్యవర్గమునునియమించు అధికారము శ్రీ భట్రాజు కృష్ణమూర్తి, వింజమూరి రాఘవాచార్యులు, శ్రీ ఒంటెద్ది సాంబిరెడ్డికివ్వడం జరిగింది.

కల్లు త్రాగేవారి హడ్తాల్!

కల్తీ పెరుగుతున్న కారణంగా

జగిత్యాల, అక్టో 13

ఇక్కడ అన్ని కులాల ప్రజలు కల్లుత్రాగటమునూనివేసినారు. కల్లులో మత్తు పదార్థములు కలుపుచున్నారనియు; శేరు ఆరు అణాలు రేటుకు పెంచారనియు, తాళ్ళలో అమ్మటము లేదనియు తాము కల్లు త్రాగకపోవటానికిగల కారణముల వివరించారు మద్యఅభ్యాసకులు.

శ్రీ పిట్ట రాములుగారి అధ్యక్షతన జగత్యాలలోని వెనుకబడిన కులాల సంఘాలవారు సమావేశమై ప్రస్తుత కల్లులో మత్తు పదార్థములు కలుపుట పలన పాచి కల్లు ఏదో తాజా కల్లు యేదో తెలియుటలేదని మిశ్రమ కల్లు త్రాగటమువలన త్రాగేప్రజలు నానాటికిఅనారోగ్యానికి గురి అవుతున్నారనియు మరియు రేటు 6అణాలు శేరు ఒక్కంటికి నిర్ణయించారనియు ఈ రేటు యితర గ్రామాలతో పోల్చి చూస్తే రెండు అణాలు ఎక్కువ వున్నదనియు, తాళ్ళలో కల్లు అమ్మేపద్ధతి మానివేయించటము సరియైనదికానియు తీర్మానించినారు. ప్రభుత్వ ఆబ్కారీ శాఖాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించక పోవటము మరియు తగుచర్యలు తీసుకోకపోవటము చాల విచారకరమన్నారు.

ప్రస్తుత హడ్తాల్ ను ఈ సమావేశం బలపరుస్తూ యికముందుకూడ ఈదిగువ విషయములు పూర్తి చేయబడేవరకు హడ్తాల్ ను కొనసాగించవలయునని నిర్ణయించుకొన్నారు:

1. కల్లులో ఏలాటి మత్తు పదార్థములు కలుపకుండ విక్రయించుట.

2. శేరుకు నాల్గణాల రేటు నిర్ణయించుట.

3. తాళ్ళల్లోకూడ కల్లు అమ్మే పద్ధతిని ప్రారంభించుట.

ఈ మూడు కోరికలు నెరవేర్చే వరకు ఎవ్వరు కాని కల్లు త్రాగకూడదని ప్రతిజ్ఞ బూనినారు. దీనికి వ్యతిరేకంగా యెవ్వరైన ప్రవర్తించిన సంఘానికి రు. 25/- ధర్మం చెల్లించుకోవలయునని మరియు ఏ సంఘమైన నిర్ణయానికి విరుద్ధంగా నడచిన రు. 500/- ధర్మం చెల్లించుకోవలయునని కూడ తీర్మానించినారు.

వీలైతే ఈ మూడు విషయములు అమలు పర్చుటకుగాను జిల్లాకలెక్టర్ గారివద్దకు మరియు జిల్లా ఆబ్కారి శాఖాధికారివద్దకు రాయబారమొకటి పంపాలని అనుకుంటున్నారు. (ఒ.వి)

వలిగొండలో బ్రాంచి పోస్టాఫీసు

రామన్నపేట,అక్టో 13

రామన్నపేటతాలూకా వలిగొండ గ్రామములో సెప్టెంబరు 29 న నూతనముగా బ్రాంచి పోస్టాఫీసు స్థాపించబడినది. ప్రారంభోత్సవము నల్లగొండ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఎస్. మూర్తిగారిచే జరుపబడినది.

ఇకమీద అధికారులకు ప్రాధాన్యంఅక్కరలేదు

ప్రధాని నెహ్రూ వివరణ

పాడ్‌నగర్, అక్టో 12

"ప్రతి ప్రచురణలోను, ప్రతి నివేదికలోను మంత్రుల ఫొటోలు, ఉన్నతాధికారుల ఫొటోలుముద్రింపబడి నిజానికి పనిచేసే ప్రజాభిమానులకుతగు స్థానం కల్పింపబడని రోజులు పోయాయి. ఇక అధికారం ప్రజలది. ప్రజలు తాము నిర్ణయించుకున్నట్లు అధికారుల నుండి సహాయ సహకారాలు తీసుకోవచ్చు. ఇక ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యం; అధికారుల ప్రమేయం లేదు" అని ప్రధాని నెహ్రూ నిన్న అధికారుల్లో ఉండే ప్రచార కాంక్షను విమర్శించారు. జిల్లా పరిపాలనా యంత్రాంగంతరఫున వెలువరించబడిన ఒక బ్రోచెర్ లోనిచిత్రాలను చూసినపిమ్మట నెహ్రూ అలా అన్నారు.

(మా. వి.)

కర్నూలు పురపాలక సంఘం

కొత్తగా ఎన్నికైనవారు

కర్నూలు, అక్టోబర్ 13

కర్నూలు పురపాలక సంఘ సభ్యులుగా స్వతంత్రులుగా పోటీ చేసిన కాంగ్రెసు సభ్యులు పదిమంది గెలుపొందారు. కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థి ఒక్కరు మాత్రమే వున్నారు. మిగిలిన సభ్యులంతా ఏపార్టీకి సంబంధంలేని స్వతంత్రులు ఎన్నికైనారు.

కర్నూలు పురపాలక సంఘ ఎన్నికలలో 27 స్థానాలకు పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులు వీరు:

1వ వార్డు పి. ఆర్. కృష్ణారెడ్డి, 3వ వార్డు డాక్టరు కృష్ణారావు, 4వ వార్డు జె. లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్, 5వ వార్డు యస్. రామలింగయ్య, 6వవార్డు కుమ్మరి పుల్లన్న, 8వ వార్డు పట్టాభిరామయ్య, శ్రీమతి నారాయణమ్మ, 9వ వార్డు మహదేవరావు, 10వ వార్డు అబ్దుల్ గఫూర్, 11వవార్డు దాదులాల్, శ్రీమతిరుక్మిణమ్మ, 14వ వార్డు అబ్దుల్ వహాబ్ ఖాన్, 15వ వార్డు పాలాది రామయ్య, 16వ వార్డు యం. తిప్పన్న, 17వ వార్డు మహమ్మద్ జానీమియ్యా, 18వ వార్డు అబ్దుల్లాఖాన్, 19వ వార్డు నిసార్ అహమ్మద్, 20వ వార్డు దేవదానం, నాగప్ప, 21వ వార్డు నజీర్ అహమ్మద్, 22వ వార్డు యల్లన్న, శ్రీమతి వై. వి. శేషమ్మ, 23వ వార్డు బీరారెడ్డి, 25వ వార్డు యం. హుశేనప్ప, సుంకన్న, 26వ వార్డు కె. నాగిరెడ్డి, 27వ వార్డు విఠల్ రావు.

4వ వార్డులో కమ్యూనిస్టు బలపరిచిన అభ్యర్థితో జె. లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్ పోటీచేసి గెలుపొందారు. జిల్లాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె. నాగిరెడ్డి, 26వ వార్డులో పోటీ చేసి ఓడిపోయారు. 15 వ వార్డులో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య పోటీ చేయగా ప్రతిపక్ష పార్టీవారి తా వ్యతిరేకించి నప్పటికిని అఖండ విజయం పొందారు. పోటీ లేకుండా 5 మంది ఎన్నికైనట్లు పాఠకులకు విదితమే. వీరిలో 13 మంది ఇదివరకున్న సభ్యులు వున్నారు. మిగతా వారంతా క్రొత్తగా ఎన్నుకోబడ్డారు.

నంద్యాల మున్సిపల్ కౌన్సిల్

నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు: 1వ వార్డు వి. నాగభూషణం శెట్టి, 2వ వార్డు యం.అబ్దుల్ జబ్బార్, 3వ వార్డు నరసింహులు, 4వ వార్డు ఎ. పద్మావతమ్మ, మియా సమియ్యా, 5వ వార్డు విఠోబరావు, 6వ వార్డు యస్. కె. నబీరసూల్, 7వ వార్డు యస్. ఖాదర్ భాష, పెద్దబాయి కాటిమద్దులేటి, 10వ వార్డు యం. శంకరప్ప, 11వ వార్డు చిన్నలగిశెట్టి బాలిశెట్టి, 12వ వార్డు యం. బ్రహ్మయ్య, 13వ వార్డు దేశాయి రామరావు, 14వ వార్డు పసుపుల సుబ్బరాయుడుశెట్టి, 15వ వారు జోహానమ్మ, రంగసుబ్బయ్య, 16వ వార్డు పి. రామకృష్ణారెడ్డి, 17వ వార్డు యం. రామసుబ్బారెడ్డి, 18వ వార్డు హుశేనయ్య, 19వ వార్డు పి. సుబ్బన్న, వి. జంబులన్న, 20వ వార్డు యస్. హసన్ 8, 9వ వార్డు అభ్యర్థులు శ్రీయుతులు కొండయ్య, ఓబులపతి పోటీలేకుండనే ఎన్నికైనారు.

మాజీ చైర్‌మన్ శ్రీ ఎ. నాగభూషణం, వైస్‌చైర్‌మన్ శ్రీనరసింహులు తిరిగి ఎన్నుకోబడ్డారు. 11 మంది నూతన సభ్యులు 20 స్థానాలకు ఎన్నుకోబడ్డారు.

ప్రధాని నెహ్రూ ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గ్రీన్‌లాండ్స్‌లో విందు ఇచ్చినప్పటి దృశ్యం.

హైద్రాబాద్ నగరంలోని నిజాంకళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

ఉన్నిఅల్లిక వస్తువుల ఎగుమతి ద్వారా 3 లక్షల ఆదాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13

భారతదేశంలో ఉన్నిఅల్లిక పనిలో 875 చిన్నతరహా యూనిట్లున్నాయని 1952లో టారిఫ్ కమీషను అంచనా వేసింది. వీటిలో చాలాభాగం లూధియానా (పంజాబు)లోనే వున్నాయి. మిగిలినవి ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, బొంబాయి రాష్ట్రాలలో అక్కడా అక్కడా విస్తరించి వున్నాయి. పంజాబు ప్రభుత్వం యీ మధ్యనే జరిపిన సర్వేప్రకారం, లూధియానాలో 800 అల్లిక యూనిట్లున్నాయి. అల్లిక సరుకు తయారిలో ఉపయోగంలోవున్న కుట్టు యంత్రాల మొత్తం సంఖ్య దాదాపు 10 వేలు. వాటిలో 1500 చదరపు యంత్రాలూ, 2వేల చేతితో త్రిప్పే గుండ్రటి యంత్రాలూ, 500 విద్యుత్తుతో పనిచేసే గుండ్రటి యంత్రాలూ మొదలైనవి వున్నాయి. ఈ అన్ని అల్లిక యూనిట్లలోనూ మొత్తం పెట్టుబడిపెట్టిన సొమ్ము రూ. 3 కోట్లని అంచనా. అందులో రూ. 2 1/2 కోట్లకుపైగా పెట్టుబడి లూధియానా యూనిట్లదే.

ఈ పరిశ్రమలో ఉపయోగించబడుతున్న యంత్రాలలో చాలా భాగం చేతితో పనిచేసేవే. స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే.

లూధియానా పరిశ్రమలో రెండు షిఫ్టులలో పనిచేస్తే,సంవత్సరం మొత్తం మీద దాదాపు రూ. 12 కోట్ల విలువైన సరుకు ఉత్పత్తి అవుతుంది. కాని ఆచరణలో పని ఆరు నెలలే (జులై నుంచి డిసెంబరువరకూ) జరుగుతోంది. అయాసంస్థలలో దాదాపు 20వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. అంతే మొత్తం మంది- వారిలో చాలభాగం స్త్రీలే-బయట్ట పనిచేస్తున్నారు. లూధియానాలో ఉన్ని అల్లిక పనిలో మొత్తం యిప్పటి ఉత్పత్తి రూ. 3 1/2 కోట్ల నుంచి రూ. 4 కోట్ల విలువైనదని లెఖకట్టారు.

అల్లిక పరిశ్రమలో దాదాపు 50 లక్షల పౌనల నూలు వాడుక చేయబడుతోందని అంచనా. అందులో దాదాపు 40 లక్షల పౌనల అల్లిక, కుట్టునూలు లూధియానా అల్లికయూనిట్లే వాడుతున్నాయి.

యుద్ధకాలంలో, యీసరుకు ప్రధానంగా వివిధ దేశాల సైన్యాల ఉపయోగార్థం ఎగుమతి కావడంతో, అప్పుడే యీ పరిశ్రమకు గొప్ప ఊతం దొరికింది.

1957లో రూ. 11,76,025ల విలువైన అల్లిక సరుకు విదేశాలకు ఎగుమతి అయింది. 1958లో ఎగుమతుల విలువ రూ. 21,47,194కి పెరిగింది.

రేపాల పంచాయితీ ఎన్నికల్లో 'గ్రామవెలుగు' సమాజం గెలుపు

సూర్యాపేట, అక్టోబర్ 13

నల్లగొండజిల్లా హుజూరునగరు తాలూకా రేపాల గ్రామం క్రింద నాలుగు శివారు గ్రామాలున్నాయి. ఈ 5 గ్రామాలతో కూడిన రేపాల పంచాయితీబోర్డుకు 8 మంది సభ్యులు ఎన్నికై ఒక స్త్రీ కోఆప్టు చేసుకోవలసి ఉంది. ఈనెల 3వ తేదీన జరిగిన ఎన్నికలలో 6 సీట్లు కమ్యూనిస్టులకు 2 సీట్లు స్వతంత్రంగా పోటీ చేసిన రేపాలలో గ్రామవెలుగు సమాజానికీ దక్కాయి. రేపాల గ్రామంవరకు వున్న 2సీట్లకుగాను కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత చేకూర్చడానికిగాను గ్రామంలోని మధ్యవర్తులు ఎంత ప్రయత్నించినా కుదరనందున గ్రామవెలుగు సమాజం స్వతంత్రంగా పోటీచేసి రెండుసీట్లు గెలుచుకుంది.

గ్రామవెలుగు సమాజం మొదటి నాటక ప్రదర్శనలు గ్రంథ పఠన సభలు సమావేశాలు ఆటల పోటీలు మొదలైన అంశాలద్వారా వినోద విజ్ఞానాలను పొందడానికీ, అందించడానికి 10_15 ఏండ్ల క్రితం ఏర్పడ్డ ఒక సంస్థ. దీని పరిధిన 700 గ్రంథాలతో 60 వరకూ గల దినవార మాసపత్రికలతో ఒక గ్రంథాలయం నిర్వహింపబడుచున్నది.

ఈ పత్రికలు చదువుకోడానికి కూడా గ్రామవెలుగు ఒక క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది. పగలంతా పత్రికలను కార్యాలయంలోనే చదవాలి. రాత్రి పూట మాత్రమే పత్రికలను ఇంటికి తీసుకెళ్ళాలి. అలా పత్రికలను తీసుకెళ్ళడానికిఒకరికిఅనుమతిఅంటూ లేదు. ఒకరిజట్టరుపెట్టబడింది.తాము తీసుకెళ్ళవలసిన పత్రికను ఎవరి అనుమతి లేకుండానే అందులో నమోదుచేసి తీసికెళ్ళి తిరిగి వుదయాన్నే తెచ్చి ఆరిజిస్టరులో మళ్ళీపత్రికను తెచ్చి అక్కడ పెట్టినట్టు నమోదు చేయాలి. ఈపద్ధతి అతివిజయవంతముగా కొనసాగుతున్నదికూడా.

ఈ సమాజం గత 2 ఏళ్ళనుంచి గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వుత్సవం (ఫాల్గుణ మాసం) జాతిరనుకూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ నడిపిస్తున్నది.

గ్రామ యువకులు నిర్వహించే ఈ కార్యక్రమాలుప్రజలుమంచి చేయూత నిస్తున్నారు. వారి చేయూత నాధారం చేసికొని ఈసారి గ్రామంలోని పార్టీకక్షులను రూపుమాపడానికి స్వతంత్రగా పంచాయితీబోర్డు ఎన్నికల్లో గూడా పోటీచేసి తమ అభ్యర్థులైన శ్రీయుతులు వేదం రాధాకృష్ణమూర్తి బెజవాడ మంగయ్యలను గ్రామవెలుగు సమాజం గెలిపించుకొంది. ఈగెలుపును బట్టిచూస్తే బహుశా గ్రామాల్లో నిష్పాక్షికమైన సంస్థలు సక్రమంగా నిర్వహించబడితే ప్రజలు ఆ దారికి మళ్ళడానికి సంశయించరేమోనని తోస్తున్నది. (ప్ర. వి.)

గుడ్సుబండిపై ఆడదొంగలదాడి

అలహాబాద్ వద్ద 5 మంది అరెస్టు

అలహాబాద్, అక్టో 13

అలహాబాద్ జంక్షన్ సిగ్నల్‌వద్ద ఒక గుడ్సు బండి నెమ్మదిగా నడుస్తుండగా ఒక వాగిన్ సీలు ఊడదీసి అందులో కాయధాన్యాలున్న బస్తాల్ని క్రిందికి త్రోసి చోరీకి పాల్పడిన ఐదుగురు స్త్రీలను రైల్వేపోలీసులు వారాధాన్యాల్ని పంచుకుంటున్న పరిస్థితిలో వెళ్ళి అరెస్టు చేశారు.

రాజఘాట్ సమీపపు మురికిపేటలు

ప్రత్యామ్నాయవసతులకై ప్రయత్నం

న్యూఢిల్లీ, అక్టోబరు 13

రాజఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధికి చేరువలో గల మురికిపేటల్లో నివసించేవారికి ప్రత్యామ్నాయ వసతులు కల్పించడానికి ఒక పథకాన్ని రూపొందించి రెండు నెలలలో కేంద్ర పర్యాస్, గృహాలు సప్లయిల మంత్రిత్వ శాఖను అందజేయాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషనును కోరారు.

మహాత్మాగాంధి సమాధికి చేరువలోని మురికిపేటలలో నివసించేవారిని రెండు జట్లుగా యితర చోట్లకు తరలిస్తారు. మురికిపేటల నిర్మూలన పథకం క్రింద అభివృద్ధిచేసిన నివేశన స్థలాలలో కొందరికి, మిగిలిన పాలవాళ్ళకు ప్రత్యేకముగా సేకరించనున్న స్థలాలలోనూ వసతులు చూపుతారు.



వరంగల్‌లో ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలకు ఈనెల 10 వ తేదీన ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు.

జిల్లా చరిత్రలోలేని వ్యయం

పబ్లిక్ వర్క్స్ సేవాభావం

కరీంనగర్, అక్టో 13

1958_59 ఆర్థిక సంవత్సరం యీ జిల్లాకు కేటాయించిన మొత్తము 9,24,000 రూపాయలైతే వ్యయం 11;27,038 రూపాయలు ప్రణాళికా పథకాల క్రింద వ్యయపరచబడింది. కరీంనగరం పబ్లిక్ వర్క్స్ చరిత్రలో ఇంతపెద్ద మొత్తం ఇంతకుముందు ఎన్నడూ జరుగలేదు" అని శ్రీ మొసినుద్దీన్ హక్కానీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ తెలియజేశారు.

ప్రణాళికా పథకాలను అమలు జరపడానికిఅయిన వ్యయం మేకాకుండా ప్రణాళికేతర వ్యయంకూడ యీఆర్థిక సంవత్సరం జిల్లా చరిత్ర వ్యయాలనన్నిటినీ తలదన్నినదనీ ఆ మొత్తము 14,25,659రూపాయలని శ్రీహక్కానీ తెలియజేశారు. పబ్లిక్ వర్క్స్‌శాఖ సిబ్బంది కొరత ఉన్నా అవి పాటింపబడలేనట్లు తెలియజేశారు.

'పర్గి'లో గాంధి జయంతి

పర్గి, అక్టో 13

ఇచ్చట జాతిపిత బాపూజీ 90వ, జయంతుత్సవము స్థానిక పాఠశాలాప్రణాలో జరుపబడింది. ఉదయము ప్రభాత ఫేరీ తీయబడింది. అనంతరం హెడ్‌మాస్టర్ శ్రీ ఎం. ఏ. కిదీఖి గారి అధ్యక్షతన సభసాగింది. విద్యార్థులును, ఉపాధ్యాయులును గాంధీజీ సందేశాలు, మహావాక్యాలను చదివి వినిపించిరి. శ్రీ బి. లక్ష్మీకాంత్ (టీచర్) చే చెప్పబడిన "ఘనమైనదేశమున గాంధి కథ" అను చిన్న బుర్రకథ ఒకటి సభికులను బాగా ఆకర్షించింది. శ్రీ లక్ష్మీకాంతరావు చైర్‌మన్ గారు మాట్లాడుతూ నిర్మాణాత్మకమైన కృషి పట్ల పురోగమిద్దాం అంటూ నవంబర్ 14 అనగా ప్రధాని జన్మదినోత్సవం నాటికైన "బ్యాక్‌వార్డు హాస్టల్" నొకటి స్థాపించుటకు శ్రమించవలసియుందనిరి. తర్వాత వెనుకబడిన ఈ తాలూకా ప్రగతికోసం మనమంతయు కలిసి కట్టుగా కృషిసలుపుదామనిరి శ్రీ అహమ్మద్ షరీఫ్ ఫీల్డర్ గారు. పాఠశాల క్రమశిక్షణయు, హెడ్-మాస్టర్ గారి సేవాభావాన్నియును కొనియాడిరి. ఆఖరున గాంధీజీకి ప్రీతికరమైన "రాంధున్" పాటభజనలతో సభ సమాప్తి అయింది.

పార్టీకక్షులను రూపుమాపడానికి స్వతంత్రగా పంచాయితీబోర్డు ఎన్నికల్లో గూడా పోటీచేసి తమ అభ్యర్థులైన శ్రీయుతులు వేదం రాధాకృష్ణమూర్తి బెజవాడ మంగయ్యలను గ్రామవెలుగు సమాజం గెలిపించుకొంది. ఈగెలుపును బట్టిచూస్తే బహుశా గ్రామాల్లో నిష్పాక్షికమైన సంస్థలు సక్రమంగా నిర్వహించబడితే ప్రజలు ఆ దారికి మళ్ళడానికి సంశయించరేమోనని తోస్తున్నది. (ప్ర. వి.)

అమెరికాలో భారతీయ వైద్య దంపతులు

అనుభవాల వివరణ

వాషింగ్‌టన్, అక్టో 13

ప్రస్తుతం అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న డాక్టర్ జె. సి. పాణి, ఆయన భార్య అమెరికాలో వైద్య; ప్రజారోగ్య విధానాలను గొప్పగా మెచ్చుకొని, వారు భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత వాటిని ఆచరణలో పెడదామనుకొంటున్నారు

ఈ వైద్య దంపతులు వివిధ రాష్ట్రాలలో వారిప్రత్యేక అంశాలలో పోస్టు గ్రాడ్యుయేటు శిక్షణ పొందుతున్నారు.

డాక్టర్ పాణిపాఠాలజిస్టు శ్రీమతి పాణి ప్రసూతి వైద్యంలో ఆరితేరిన వ్యక్తి. వారిద్దరూ మద్రాసులో ఒక వైద్య కేంద్రాన్ని, లేబరేటరీని స్థాపిద్దామనుకొంటున్నారు.

వాషింగ్‌టన్ "ఈవినింగ్ స్టార్" పత్రికలో ప్రచురించబడిన వారి జ్‌యింట్ ఇంటర్వ్యూలో డాక్టరు పాణి అన్నది.

"మా శక్తివంచన లేకుండా అన్ని విషయాలు నేర్చుకొంటున్నాము. మీ వైద్య వ్యవస్థ చాల క్రమబద్ధంగా నిర్వహింపబడుతున్నది. మీ పారిశుద్ధ్యం శిశు ఆరోగ్య విద్య అంటే నాకెంతో ఇష్టం."

శ్రీమతి పాణి ఇలా చెప్పింది:

"మాకు సచ్చిన అనేక విషయాలు ఇక్కడ వున్నవి. మీ పిల్లలకు ఆరోగ్య విధులు నేర్పేటందుకు సర్వసాధనాలను వినియోగించటంచూచి మేము ఉభయులమూ ఎంతో ఆశ్చర్యపోయాం. ఆహార పదార్థాలు నిల్వచేసేటందుకు మీరు అనుసరించే విధానాలు, మీ పారిశుద్ధ్యంకూడా ఎంతో మెచ్చుకోతగినవి."

ఈ దంపతులు భారతదేశానికి తిరిగివచ్చిన తర్వాత, ఆమె ఇంటింటికి బయలుదేరి ప్రజారోగ్య ప్రబోధం చేయాలని అనుకొంటున్నది.

"మద్రాసులో పేదసాదల ఇళ్ళు సందర్శించి అమెరికాను స్లయిడ్ల మూలముగా ప్రదర్శిస్తూ వ్యక్తిగత, సమష్టి ఆరోగ్య, పారిశుద్ధ్య విధానాల మూలముగా వ్యాధులను నిర్మూలనంచేస్తున్న దేశం అది అని చెప్పదామనుకొంటున్నాను" అన్నదామె.

"బాలురకు బోధించటమంటే, భావి తరాల వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నమాట" అన్నదామె.

అమెరికా విదేశాంగశాఖ వ్యక్తి వినిమయ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆయనను ఎన్నికచేసి ఆరు సంవత్సరాల క్రితం అమెరికాకు పంపించింది.

వాల్టర్ రీడ్ ఆర్మీ మెడికల్ సెంటరు తాలూకు అరమ్డ్ ఫోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాథాలజీలో పరిశోధకుడుగా పనిచేస్తున్న డాక్టరు పాణి పెన్సిల్వేనియా యూనివర్సిలో డాక్టరేటు డిగ్రీ సంపాదించే నిమిత్తం ఒక ఏడాదిపాటు గడిపారు.

"ఇక్కడ స్వేచ్ఛగా ఎంత విజ్ఞానాన్నయినాసంపాదించవచ్చు. ముఖ్యముగా "నేర్చుకొంటూ ధనంఆర్జించు" అనే భావానికి మాకృతజ్ఞత" అన్నారాయన.

న్యూజెర్సీలో ఒక ఆస్పత్రిలో ఒక ఏడాదిపాటు రెసిడెన్షియల్ సర్జన్‌గా ఉన్నది. మరో ఏడాది ఫిలడెల్ఫియాలోని ఒక ఆస్పత్రిలో ఆబ్‌స్ట్రిక్స్ గైనకాలజీలలో ఉన్నత శిక్షణ పొందింది. వారి కుమారుడు వారి ఇటీవలే వారి దగ్గరకు వచ్చాడు.

నవంబరు 9 మొదలు 11 వ తేదీ వరకు జరిగే మిలిటరీ సర్జన్స్ అసోసియేషన్ ఆరవ సమావేశం ఏర్పాట్లలో శ్రీపాణి దంపతులుకూడా నిమగ్నులై ఉన్నారు.

వైద్యశాస్త్ర విశేషాలు

దెబ్బతిన్న డయాఫ్రమ్‌కు చికిత్స

బాగా దెబ్బతిన్న డయాఫ్రమ్‌ను (గుండెకూ ఉదరానికీ మధ్యనుండే అడ్డుపొర) బాగుచేయడానికి ప్యాటర్ కోవలెంకో అనే సోవియట్ శస్త్రవైద్యుడు ఒక శవంనుండి తీసిన చిన్న పెరికార్డియమ్ ముక్కను (గుండె చుట్టూ వుండే పొర) వుపయోగించాడు.

ఒక ప్రమాదంలో గాయపడిన రోగిని ఆస్పత్రికితీసుకువచ్చారు. ఇప్పుడతడు పూర్తిగా బాగయాడు.

ఈ పెరికార్డియమ్ ముక్క - 196 డిగ్రీల

* బాతాఖానీ *

చంద్రమండలం మీదికి రాకెట్‌ను వదిలారు, అదిపోయి చంద్రుని మీద తిష్ఠవేసింది. ఈ పని అంతా ఎవరు చేశారన్న ప్రమేయమే మన కక్కరలేదు. మనకు ప్రపంచములో అందరూ కావలసినవాళ్లే; మనకు ఏకూటమితోనూ సంబంధాలు లేవు కాబట్టి ఏ పక్షంవాళ్ళు చంద్రుణ్ణి చేరదలచినా మనకేమీ అక్కసులేదు. పైగా మనకుచేతకాకపోగా, ఇంకోళ్లు చంద్రుణ్ణి చేరుకుంటుంటే చూసి అసూయ పడేవాళ్లం కూడా కాదు మనం.

అన్నిటికీమించి, మరో రియాయతీ మనకుంది. మనదేశం, మనమూ మహాత్ముని నాయకత్వం పుణ్యమాఅంటూ ప్రపంచంలో మాట మాత్రానికి ప్రధానులమైపోయాం. మనమీద అన్ని దేశాలవాళ్ళకీ సానుభూతి, దయ, జాలి, సౌహార్దం, సౌభ్రాత్రం, సహాయతా స్ఫూర్తి ఉన్నాయి. అసలు మనం ఎన్ని ప్రణాళికలు వేసుకున్నా యీ పై జాలితాను ఆధారం చేసుకోకేకదా! మన మంచితనాన్నిచూసి- (నోరు మంచిదైతే, ఊరు మంచిదవుతుందంటారు) కాని- అయిన వాళ్లకు ఆకుల్లోను, కానివాళ్ళకు కంచాల్లోనూ పెట్టే మంచితనం మనవద్దఉందికూడా. దేశంలో మనలో మనం ఎంతద్వేషకావేషాల్తో ఒకళ్ళనుచూస్తే మరొకళ్లు కళ్ళల్లో నిప్పులు పోసుకు చూసుకుంటున్నా బయటివాళ్ళను మాత్రం చల్లని మల్లెపూవుల చూపులతో చూస్తుంటాం. ఇలాంటి స్వార్థరహిత, ఔదార్యపూర్వకమగు మంచితనం మరేదేశంద్గర ఉండగలదుచెప్పండి?) ఇంతకూ మన మంచితనంచూసి ఏదేశం వాళ్లయినా మనకెలాంటి సాయమైనా చేస్తారన్న నమ్మకం మనకుంది. అందుకే బాసిక్ ప్రింటింగ్ ప్రెస్‌మీద నిలబడి యావద్దేశానికీ నోట్ల పతాకాలు చూపించగలుగుతున్నాం. ఇప్పుడు చంద్రమండల ప్రయాణానికి మనం ఎట్టి ప్రయత్నాలూ చేసేస్థితిలో లేకపోయినా ఎవరైనా చేసే ప్రయత్నాలవల్ల మనకు తప్పకుండా లాభం ఉంటుంది.

మామూలుగా నాయకులతో సాన్నిహిత్యానికీ, విందులకు, విహారాలకు, ఏ నూతన విశేషంవచ్చినా ప్రథమ గణ్యతకు పత్రికా విలేఖరులకు ప్రాముఖ్యం, ప్రాధాన్యం ఉంటూ ఉంటుంది. ప్రపంచ దేశాలమధ్య, ప్రపంచ విశేషాలమధ్య, ప్రపంచ సమస్యలమీద అభిప్రాయాలు- ఆలోచనలమధ్య మన భారతదేశానికి పత్రికా విలేఖరికి ఉండేంత ప్రాముఖ్యము, ప్రాధాన్యం ఉండి. ఏ విషయంలోనైనా మన దేశం ముందు ఉండాల్సిందే, ముందుగా అభిప్రాయం ప్రకటించినా ఎవరూ ఏమీ అనుకోరు, కావలసినంత పరపతి ఉంటుంది, కాని, మన మాట వినేవాళ్లే ఉండరు. (పత్రికా విలేఖరి మాటలాగే.) అయితే పరపతికి, "పెదిమల సానుభూతి"కీ లోటుండదు.

అన్నట్లు- నిజంగా ఆలోచిస్తే మనం 12సంవత్సరాలు స్వాతంత్ర్యాన్ని అనుభవించడానికి ముఖ్య కారణాలు పరపతి పెదిమల సానుభూతి. ఒకవేళ ప్రపంచంలో కొత్తగా కక్షపెట్టే ఏ విశేషమైనా పైకెండు కారణాలవల్ల ఇండియాకు "సహాయ భిక్షు"గా లభించకపోతుంది కకనునా! అందువల్ల మన దేశం ఎంత వెనుకబడిఉన్నా ఫర్వాలేదు, ఎవరో ఒకరు సాయం చేస్తుంటారు. ఆ మాటకు వస్తే వెనుకబడి ఉండడమే లాభం, పొరబాటున అభివృద్ధిసాధించామ, ఏలాగూ మీకూ అన్ని విషయాలూ తెలుసుగదా మీ కృషి మీరే చేసుకోండి అనవచ్చు. అప్పుడు మళ్ళీ కష్టం! ఇప్పుడు దేశంలో "వెనుకబడిన తరగతుల" వ్యవహారం చూస్తూనే ఉన్నాంగా!

అయితే చంద్రమండల శాస్త్రం మాత్రం మనకు ఏదేశమో చెప్పదనా? తప్పకుండా చెబుతుంది. మన దేశాన్ని "ప్రేమిస్తున్న"వాళ్ళు ఎంతమందో ఉన్నారు. ఆ "ప్రేమ" అలా చెప్పించేట్లు చేస్తుంది. ఈ మధ్య రోదసీ యాత్రలు, స్పుత్నిక్‌లు, ఎక్స్‌ప్లోరర్లు, చివరకు ల్యూనిక్‌లు భూమిమీద నుంచి బయలుదేరుతున్నట్లు పత్రికల ద్వారా తెలుస్తూనే ఉంది. వాటి వ్యవహారమేమిటోనో నాకు ఎంతమాత్రం తెలియదు. ఇప్పటికీ తెలియలేదు. అయితే ఒక్క బండగుర్తు పెట్టుకున్నాను. పత్రికల్లో ఏది పెద్దక్షరాల్లో పడితే అది చాల ప్రధాన విషయమన్నట్లు తెలుసుకోవాలనుకున్నాను. అందుకే గ్రహించాను, చంద్రమండల రాకెట్ వ్యవహారం చాలా గొప్ప విషయమని.

అలాగే మనదేశం రాజకీయ స్వాతంత్ర్యంనుండి ఆర్థిక స్వాతంత్ర్యం వైపు పురోగమిస్తున్నట్లు కూడా పత్రికలలో పెద్దక్షరాల్ని చూసే గుర్తించాను. మనదేశంలో చాల ప్రాజెక్టులు, కర్మాగారాలు తయారవుతున్నాయి. వ్యవసాయాభివృద్ధికి కృషిసాగుతోంది. వీటన్నింటికీ అమెరికానుండి, రష్యా నుండి ఆర్థిక సహాయం కొంత సహాయగాగాను కొంత ఋణంగాను లభిస్తున్నది. ఆహారోత్పత్తి పేరుతో విదేశాలనుండి ధాన్యాలు కొనుక్కోడం మానేసినా ట్రాక్టర్లు కొనుక్కొంటున్నాం; అనేక యంత్రాలు కొనుక్కొంటున్నాం. ఏ దేశమైనా "మీకు సాయంకావాలా" అనడం పొరబాటు, వెంటనే ఒక పాలసీ ప్రకటనచేసి ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, రష్యా- ఇవన్నీ మనకు సాయపడుతున్నాయి, అప్పులిస్తున్నాయి. ఇవన్నీ పెద్దక్షరాల్లో పత్రికల్లోచదువుతున్నప్పుడు ఇలాప్రతి దేశంనుండి వీలున్నంత "అర్థాన్ని" సంజగలగడమే మనదేశపు ఆర్థిక స్వాతంత్ర్య ప్రగతి మార్గం అని కూడా గ్రహించాను.

కానిసాధారణంగాఅప్పులిచ్చేవాళ్లు తీసుకొనేవాళ్ళ ఆస్తినిచూసి ఇస్తుంటారట. అందుకని ఏ దేశానికాదేశం భారతదేశం మొత్తం విలువను లెక్కగట్టుకొని ఆ విలువ దాటనంత వరకూ అప్పులిస్తూనే ఉంటాయి. (మరి, నాకు యీ లాంటివాళ్ళేవీ లెక్కలు సరిగా రావులెండి.) మనకు ఇప్పుడు అనేక దేశాలిచ్చిన అప్పు చాలా గుట్టలుగా పెరిగిపోయిందని "అభివృద్ధి నిరోధకులు" అంటుంటే విన్నాను. మళ్ళీ మూడో ప్రణాళిక కోసం "సహాయ భిక్షాఋణం" స్వీకరించడం తప్పదనుకుంటున్నాం; పోతే యీ అప్పులన్నీ ఎప్పుడు తీరేట్ట? "ఈ వస్తువు మనది" అని నిశ్చితంగా అనుభవించగలిగేదెప్పుడు? పోనీ లెక్కగట్టి చూస్తే, మన అప్పులన్నీ మన పథ్నాలుగు రాష్ట్రాలలో ఒక్క రాష్ట్రం విలువకైనా సరిపోకపోవు. అయితే ఇంకా 13 రాష్ట్రాల విలువ చేసే అప్పులు మనం పెంచుకోవచ్చు.

కాని ఋణ బాధ చాల క్లిష్టమైనది! పాతవాళ్ళ దగ్గిరే అప్పులుచేస్తూపోతే, పెద్దగా నిబంధనలంటూ ఉండకపోయినా అలవాటుపడ్డ ప్రాణంలాగా ఋణదాతకు లొంగిపోయే తత్వం ప్రవేశిస్తుంది. అందుకని కొత్త కొత్త ఋణదాతల్ని పట్టుతూ ఉంటారట యీ ఋణాలు తీసుకోదలిచిన వాళ్లు.

ఈ దృష్ట్యా మాత్రం చంద్రమండలంమీదికి రాకెట్ ప్రయోగం మన ఆర్థిక స్వాతంత్ర్య ప్రగమనానికి తోడ్పడుతుందని ఆశగా ఉందినాకు. ఇవ్వాళ కాకపోయినా మరో కొన్నాళ్లకు చంద్రమండలానికి మనుష్యులు పోగలుగుతారు. అప్పుడు ఏ అమెరికా రోదసీ నౌకలోనో, ఏ రష్యా రోదసీ నౌకలోనో మనం కూడా చంద్రమండలానికి ప్రయాణం చేసి రావచ్చు; అంతేకాదు మనదేశపు ప్రణాళికలకోసం చంద్రమండల ప్రభుత్వంనుండికూడా ఆర్థిక సహాయాన్ని, ఋణాన్ని సాధించవచ్చు. ఏమంటారు? ఇదొక్కటే ఆశ నాకు, చంద్రమండల రాకెట్ ప్రయోగాల మీద.

కరువాపూరు (అలేమేలు మంగాపురం)లో పద్మావతీ అమ్మవారి ఆలయం గోపురం-

పద్మావతీదేవి ఆలయం లోపల దృశ్యం-

సాగర్ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవం

సాగర్, అక్టో 13

సాగర్ విశ్వవిద్యాలయ ఆంధ్ర సాంస్కృతిక సంఘం ఆరవ ఆంధ్రావతరణోత్సవము అక్టోబరు 1 వ తేదీన విజయవంతంగా జరుపుకొన్నది. ఉపకులపతి పండిత్ ద్వారకా ప్రసాద్ మిశ్రా ప్రధానాహూతులుగా విచ్చేశారు. అల్పాహార విందు జరిగినది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, గవర్నరు వి. వి. గిరి, గవర్నరు బూరుల రామకృష్ణరావు, ఆంధ్ర అసెంబ్లీ స్పీకరు అయ్యదేవర కాళేశ్వరరావు, ప్రజాకవి శ్రీ శ్రీ మున్నగువారు సందేశాలు పంపారు. డాక్టర్ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి (అధ్యక్షులు, ఆంధ్ర సాంస్కృతిక సంఘం సాగర్ విశ్వవిద్యాలయం) మాట్లాడుతూ ఆంధ్రుల చారిత్రక పారిశ్రామ్యాన్ని ఉగ్గడించారు. ఆంధ్రులు ఎక్కడున్నా వారి సంస్కృతి సాంప్రదాయాలను మరువరని, తమ సంస్కృతిని యితరుల సంస్కృతితో జోడించి, నిర్మాణాత్మకమైన సౌహార్దాన్ని పెంపొందింపజేస్తారనీ అన్నారు. ప్రధానాహూతులైన శ్రీ మిశ్రా వారి సందేశములో వారికి ఆంధ్రులతోగల పరిచయాన్ని ప్రస్తావిస్తూ, యీరోజు సంస్కృతి సంఘం ఏర్పాటుచేసిన కార్యక్రమములో కేవలము ఆంధ్రుల విషయములే గాకుండ బెంగాలీ సంగీతము, హిందీ నృత్యములు గుజరాతీ మరాఠీ మళయాళ బృందగానాలు, దేశంలోని సార్వజనికమైన పారిశ్రామికాన్ని యినుమడింపజేసేవిగా ఉన్నాయని యిటువంటి సమ్మేళనాలవల్ల విద్యార్థిలోకానికే గాక దేశానికి గూడ సదుపకారము జరుగగలదని ప్రశంసించారు. వాగ్వాద, సంగీత, గేయ రచన, చిత్రలేఖన మరియు వ్యాసరచనపోటీలు జరుపబడినవి. గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతిచే బహుమతి ప్రదానము చేయబడినది. కీ॥ శే॥ కొప్పర పుసుబ్బారావు రచించిన "అల్లీముక్తా" ప్రదర్శింపబడినది. (ఒ. వి.)

విజయవాడలో సంస్కృత కళాశాల

కనకదుర్గా దేవస్థానంవారు నిర్వహించాలని ఒక సూచన

విజయవాడ, అక్టో 13

దేవీశరన్నవరాత్రుల సందర్భంలో శ్రీ కనకదుర్గాదేవస్థానంవారు ఆంధ్రదేశంలోని కొందరు కవయిత్రులకు మహర్నవమినాటి ఉదయం హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య అధ్యక్షతన సన్మానం జరిపారు. మేనేజింగ్ ట్రస్టీ శ్రీ మాజేటి. రామమోహనరావు స్వాగతం చెప్పారు.

ఈ సన్మానాలకు పెక్కుమంది విదుషీమణులకు ఆహ్వానాలు పంపబడినా కొద్దిమంది మాత్రమే వచ్చి సన్మానాలు పొందారు. అందులో శ్రీమతులు ద్రోణంరాజులక్ష్మీబాయమ్మ, ఎం. ఎల్. సి. బెల్లంకొండ కనకమ్మ, దొప్పలపూడి అనసూయాదేవి, చీమకుర్తి సత్యవతి, రావూరి వెంకటసుబ్బమ్మ, భువనగిరి లక్ష్మీకాంతమ్మ, మాణిక్యవేదవల్లి తాయారమ్మ కలరు. శ్రీమతి లక్ష్మీబాయమ్మ దేవస్థానంవారికి స్త్రీల తరఫున కృతజ్ఞత తెలిపి సంస్కృత విద్యను ప్రోత్సహించుటకై ఒక కళాశాలల నెలకొల్పవలసిందిగా కోరారు. దేవస్థానంవారు కవయిత్రులను ఫలపుష్ప తాంబూలాదులు 25 రూపాయల రొక్కమూ ఇచ్చి సత్కరించారు.

ఈ దసరా పది రోజులూ వేలాది భక్తులు అమ్మవారి దర్శనార్థం వచ్చి కానుకలనర్పించిరి. ప్రతి నిత్య మూతరంగ, హరికథా, సంగీత, నాటకముల నేర్పాటు చేసిరి. భక్తులకు తగిన ఏర్పాట్లు చేయుటలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సాంఘిక సేవాసంఘ సభ్యుల కృషి పేర్కొనతగినది. ఇంద్రకీలాద్రిపైననే వేంచేసియున్న శ్రీ శివకామ సుందరీ దేవివారి ఆలయములో కూడ దసరామహోత్సవములుఘనముగా జరిగినవి.

శ్రీ పి- రామచంద్రరావు అభినందన సభ

"మన ప్రభుత్వం విదేశీ ప్రముఖులకై అనవసరంగా వెచ్చించే పెద్దపెద్ద మొత్తాలను భావి రులయిన విద్యార్థుల అభివృద్ధికి, వారి విద్యా సౌకర్యాలకు వినియోగించడం చాలా అవసరమని ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయ పెనేటుకు ఎన్నికయిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అడ్వొకేటు శ్రీ పోలిశెట్టి రామచంద్రరావు తన గౌరవార్థము విజయవాడ ఆతిథేయి సంఘమువారు మోడరన్ కేఫ్‌లో ఏర్పాటుచేసినసన్మానానికి జవాబు చెప్తూ అన్నారు.

ఆయన తనప్రసంగంలో విద్యార్థుల పరిస్థితులు, ఉపాధ్యాయుల పరిస్థితులు చక్కదిద్దుటానికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. తనకు చేసిన గౌరవానికి కృతజ్ఞత తెల్పారు.

రమణారెడ్డిచే మ్యాజిక్ ప్రదర్శనం

ఫిలిం హాస్యనటుడు శ్రీ రమణారెడ్డి కీ॥ శే॥ వానిరెడ్డి భాస్కరరావు కుటుంబ సహాయార్థం ఏర్పాటుఅయిన నిధి సేకరణకు సహాయపడేందుకు షహెన్‌షామహల్ లో రివ తేదీసాయంత్రం మ్యాజిక్ ప్రదర్శించారు. ఈప్రదర్శన వల్ల వచ్చిన ఆదాయం వెయ్యి రూపాయలను శ్రీ భాస్కరరావు కుటుంబ సహాయ సంఘం వారు విజయవాడ పురవాసుల తరఫున శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అందజేశారు. శ్రీ రమణారెడ్డి తన ప్రదర్శనలో 10 బ్లేడులను మింగివేసి వాటినితిరిగి బయటకు తెప్పించడం, మూడురంగుల ఇనుకను నీళ్ళలో వేసి కలియబెట్టి తిరిగి పొడి ఇసుకగా బయటకు తీయడము; కళ్ళకు గంతలు కట్టుకు నల్లబల్లమీద వ్రాసిన సంగతులు చెప్పడము ముఖ్యమైనవి. (స్వ. వి)

పరిగిలో సంరక్షకుల సమితి స్థాపన

పరిగి, అక్టో 13

ఇక్కడికి శ్రీ ఎన్. శేషాచారి డి. యి. ఓ. (నికింద్రాబాద్) వచ్చి సంరక్షకుల సమితి నొకటి స్థాపించిరి. పురప్రముఖులను విద్యార్థులతల్లిదండ్రులను సభకు ఆహ్వానింపబడిరి. శ్రీ డి. యి. ఒ. గారు సమితి ఉద్దేశములను సదస్సుల సమక్షమునందుంచుతూ, అందుగల తమ బిడ్డల అభివృద్ధి అంశముల గూర్చి విపులముగా తెలియజేసి సహకరించవలసిందిగా కోరిరి. అటు పిమ్మట అధికార అనధికార వర్గసభ్యులతో గూడిన శోకసమితి ఈరీతిగా నెన్నుకోబడెను.

1. అధ్యక్షులు ఎన్. శేషాచారి మండల విద్యాశాఖాధికారి (నికింద్రాబాద్), 2. ఉపాధ్యక్షులు సిద్ధాంతి వెంకటాచారి "పరిగి", 3. కార్యదర్శి ఎం. ఏ. సిద్దీఖి, హెడ్‌మాస్టర్ "పరిగి" 4.ఉపఆధికార సభ్యుడు డిప్యూటీకలెక్టర్ "వికారాబాద్", 5. సభ్యులు బసవంతరెడ్డి "గోవిందాపూర్" నారాయణరెడ్డి "సుల్తాన్‌పూర్", ఖాజా నిజామొద్దీన్ "పరిగి", ఆకుతోట దశరథమ్ "పరిగి", లక్ష్మీకాంతరావు "పరిగి" ఈసమితి తమ బాలబాలికల బాగోగులనురించియేగాక ఉపాధ్యాయుల సౌకర్యార్థమైగూడ పాటుపడగలదని తీర్మానించనైనది.

గండ్లుపడ్డచెరువులు 118

రెండు నెల్లో పూర్తిమరమ్మత్తు

కరీంనగరం, అక్టో 13

కరీంనగరపు జిల్లాలోగల సుల్తానాబాద్, మంథెన, హుజూరాబాద్, మెట్‌పల్లి మరియు జగిత్యాల తాలూకాల్లో మొత్తం 118 చెరువులు కుంటలు ఈసంవత్సరపు భారీవర్షాపాతం వల్ల గండ్లుపడటంవల్ల 12,120 ఎకరాల సేద్యయోగ్యమగు భూమిబీడుగాఉండే ప్రమాదం సంభవించింది. కాని శ్రీ మొహిజొద్దీన్ హక్కానీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ గారు సమయానుకూల చర్యలు తీసుకొని రూ. 1,46,168ల వ్యయంతో మొత్తం గండ్లను మరమ్మత్తుచేయించి యీజిల్లా బాధిత రైతాంగానికి అన్నదానంచేసినంతపని చేయించారు.

ఎకరాఒక్కంటికి అదనంగా 12—80 నయాపైసల వ్యయంతో మొత్తం 118 చెరువుకుంటలక్రిందఉన్న భూమిని యథాతథంగా సేద్యయోగ్యం కావింపబడినవి.

ప్రైవేటుస్థాయిని సాంకేతిక విద్యాప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా అవకాశాలు సాధించాల్సిన అవసరం

హైదరాబాద్, అక్టో 13

ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటుస్థాయిని సాంకేతిక విద్యా ప్రగతికి ఇంకా ఎన్నో అవకాశాలను వెదకాలిసిన ఆవశ్యకత ఉన్నదని ఇతరరాష్ట్రాల్లో పరిస్థితిని గమనిస్తే వ్యక్తమౌతున్నది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మూడేప్రైవేటు పాలిటెక్నిక్‌లు న్నాయి. మద్రాసు రాష్ట్రంలో 18 కేరళలో 6, మైసూర్‌లో ఆరు ప్రైవేటు పాలిటెక్నిక్‌లు నడుస్తున్నాయి.

మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని స్థాయిల్లోను 15 పాలిటెక్నిక్‌లు నడుస్తున్నాయి. (మా. వి.)

కష్టమ్సు సుంకాల విధింపు, వసూళ్ళకు మెట్రికు పద్ధతి

1960 ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలు

న్యూఢిల్లీ, అక్టో 13

కష్టమ్సు సుంకాల విధింపు, వసూళ్లకూ 1960 ఏప్రిల్ 1 వ తేదీనుంచీ మెట్రికు పద్ధతిని అమలుజరపడానికి భారత ప్రభుత్వం నిర్ణయించారు. భారతదేశంలో మెట్రికు పద్ధతి అమలు కార్యక్రమంలో ఇది మరొక ముఖ్యమైన దశ. కొన్ని నిర్ణీత ప్రాంతాలలోనూ, జవుళి పరిశ్రమ, ఇనుము, ఉక్కు సిమెంటు, కాగితం, ఉప్పు ఇంజనీరింగు, కాఫీలాంటి పరిశ్రమలలోనూ, యీ పద్ధతి గత సంవత్సరం అక్టోబరు 1 వ తేదీనుంచే అమలు పర్చారు. జనవరి పరిశ్రమ విషయంలో మాత్రం మెట్రికు పద్ధతి 1959 జూలైనుంచీ అమలుజరిపారు.

పంచదార పరిశ్రమ విషయంలో మెట్రికు పద్ధతి 1959 నవంబరు 1 వ తేదీనుంచీ ప్రవేశపెడతారు. వనస్పతి, పెయింట్లు, బిస్కట్లు, సబ్బు పరిశ్రమలలో 1960 ఏప్రిల్ 1 వ తేదీనుంచీ, పీచు పరిశ్రమలో 1960 అక్టోబరు 1 వ తేదీనుంచి మెట్రికు పద్ధతి అమలులోకి రాగలదు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ గ్రాంట్లు

న్యూఢిల్లీ, అక్టో 13

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ వివిధ రాష్ట్రాలలోని స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు 188 గ్రాంటులను మంజూరు చేసింది. ఆ గ్రాంటుల మొత్తం విలువ రు. 9,58,450. శ్రీ శిశు, వికలాంగ సంక్షేమాలకూ, ఆ సంస్థలు నిర్వహించే ఇతర సంక్షేమ కార్యక్రమాలకూ ఆ గ్రాంటులు వినియోగిస్తారు. ఈ గ్రాంటులు ద్వితీయ ప్రణాళికా కాలములో మిగిలిన కాలంలో వ్యయపరుస్తారు.

మానవశరీరం సమూనా

న్యూయార్క్, అక్టో 13

ప్రతి అవయవాన్ని సులువుగా వేరుచేసేటందుకు వీలైన ఒక మానవ శరీరం సమూనాను న్యూయార్కు పారిశ్రామికవేత్త ఒకాయన తయారు చేశాడు. ఈ "దృశ్య మానవుడు" (విజిబుల్ మ్యాన్) వెల 4.98 డాలర్లు మాత్రమే నిర్ణయించారు. వైద్యశాస్త్ర పరిశోధనలకు తయారయ్యే ఇతర సమూనాలు దీనికంటే పందలాదిరెట్లు ఎక్కువ ధరలకు అమ్మబడుతున్నవి. ఈ "కృత్రిమ కళేబరం"లో 206 ఎముకలు ఉన్నవి. ప్రతి అవయవంకూడా చివరకు చాల చిన్నదయినప్పటికీ, మానవుని అవయవాలతో ఏమాత్రం వ్యత్యాసం లేకుండాఉన్నది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు పనిచేసే విధానాలు, హృదయకోశం, మూత్ర పిండాల అంతర్భాగం, తదితర అంతర్ అవయవాలను, పరీక్షించేటందుకు వీలుగా దీనిని నిర్మించారు. ట్రాన్స్ పరెంట్ "చర్మం"ద్వారా లోపలి రక్తప్రసారం చూడవీలవుతుంది. పుర్రెలోని మెదడు, నేత్రాలకు సంబంధించిన నరాలను; ఊపిరి తిత్తుల్లోని వివిధ శాఖలనుకూడా చూడవచ్చును' గుండెపై కప్పును వేరుచేసి లోపలి అవయవాల నిర్మాణం పరిశీలించవీలవుతుంది. ఈ కళేబరాన్ని విడదీయకుండా అవయవాలన్నింటి నిర్మాణం పరిశీలింపవీలవుతుంది.

శిరువెళ్ల గ్రామపంచాయితీ

ఆళ్ళగడ్డ తాలూకా శిరువెళ్ళ గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షులుగా శ్రీ యల్. రసూల్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మహిళా సభ్యురాలుగా శ్రీమతి మొహద్దీన్ బీ ఎన్నికైనారు. (మా.వి.)

ఇత్తడి, లోహ, మిశ్రమ పారిశ్రామిక సహకార సంఘము

చండూరు, అక్టో 13

చండూరు ఇత్తడి, లోహ, మిశ్రమ పారిశ్రామిక సహకార సంఘ ద్వితీయ వార్షిక మహాసభ శ్రీ మద్దోజు సత్యనారాయణగారి అధ్యక్షతన జరుపబడినది.

శ్రీ యేశాల వెంకటేశం మహాసభను ప్రారంభిస్తూ కుటీర పరిశ్రమలకు ప్రభుత్వంవారు చేయుచున్న సహాయమును సంఘమువలన పారిశ్రామికులకు కలుగు లాభములను గత సంవత్సరం ప్రభుత్వమువారు ఈ సంఘమునకు చేసిన సహాయమును వివరిస్తూ పారిశ్రామికులు తమ తమ వాటాలను వెంటనే పూర్తి చేసుకొనవలెననియు ఉత్పత్తి పారిశ్రామికులు త్రిప్పు డిపాజిటు జమ చేయించుకొనవలెననికోరిరి. అధ్యక్షులవారు తన అధ్యక్షోపన్యాసములో పారిశ్రామికులు సంఘమునందు అభిమానముంచి ఉత్పత్తికి యిచ్చిన సరుకులు వెంటవెంట అందించుచు సంఘాభివృద్ధికి పాటుబడవలెననికోరిరి. ఆ తర్వాత టి. నరసింహగుప్తగారు మాట్లాడుచు కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచుటకే యీనాటి ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ తీసుకొంటున్నారని పారిశ్రామికులు ఐక్యతతో సంఘాలను అభివృద్ధి పరుచుకొనుచు ప్రభుత్వంనుండి తగిన సహాయము పొందవలయుననినుడివిరి. పిమ్మట సంఘకార్యాలయఖర్చులుప్రభుత్వంగ్రాంటుగాఇవ్వవలయునని సంఘాభివృద్ధికొరకు కొన్ని మిషన్‌లు యిప్పించవలయునని మొదలగు (5) తీర్మానములను మహాసభ వారిచే ఏకగ్రీవముగా ఆమోదించనైనది. తర్వాత ఎన్నికలు జరిగి యీ దిగువవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడినారు.

(1) అధ్యక్షులు శ్రీ మద్దోజు సత్యనారాయణగారు, (2) ఉపాధ్యక్షులు శ్రీ సంకోజు దక్షిణామూర్తిగారు (3) కార్యదర్శి సంకోజు బ్రహ్మానందంగారు, (4) కోశాధిపతి శ్రీ కొన్యాల బ్రహ్మయ్యగారు, (5) సభ్యులు శ్రీ మంజంపల్లి లక్ష్మయ్యగారు, మంజంపల్లి ఆనందంగారు, సంకోజు బ్రహ్మయ్యగారు, కొన్యాల చంద్రమౌళిగారు సంకోజు బోజయ్యగారు, వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రతినిధి సహకారశాఖా ప్రతినిధిగారలు అనంతరం శ్రీ అధ్యక్షులవారు ఆగతులకు కృతజ్ఞతలు తెల్పిరి. లేనీటి విందుతో మధ్యాహ్నం 11_45 గంటలకు సభ సమాప్తి గావించబడినది. ఈ మహాసభలో దాదాపు 60 మంది పారిశ్రామికులు స్థానిక వర్తక ప్రముఖులు చే. స. సంఘ కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

వరంగల్‌లో చౌకధాన్యపు దుకాణాలకై అభ్యర్థన

వరంగల్, అక్టో 13

విపరీతంగా పెరిగినఆహారధాన్యాల ధరలను అరికట్టుటకు ప్రజలకు ఆహారధాన్యాలను తక్కువధరలలో సప్లయి చేయుటకుగాను వరంగల్లు పురపాలక సంఘం నగరంలో కొన్ని చౌకధాన్యాల డిపోలను తెరవాలని కార్మిక కార్యకర్త శ్రీ శింగారాంగారు, జిల్లా కలెక్టర్ శ్రీ షబ్బీరుగారికి సబ్ కలెక్టర్ శ్రీ ధార్ గారికి ఒక విన్నపం చేశారు.

ఇండియా సూపర్ స్పెషల్

టయర్లు

ఎటువంటి కచ్చా రోడ్లమీదనైనా బాగా పనిచేస్తాయి

రేయాన్‌తో దిట్టము చేయబడి, ఉన్నతమైన డిజైనులో తయారైన ఇండియా సూపర్ స్పెషల్ టయర్లు అత్యంత నమ్మకముగా ఉంటాయి మరియు ఎంతో కాలము మన్నుతాయి. థక్కాముక్కీలకు అగే ట్రెడ్ రబ్బరు మరియు శాస్త్రీయ్యా తయారుచేయబడిన ట్రేడ్ గ్రూవులు కారణముగా:

- టయరు కోసుకుపోవుటను అడ్డును
- టయరు దాల కాలము మన్నును
- టయరుయొక్క కేసింగు సురక్షితముగా ఉండి ఎక్కువ రీట్రేడ్‌ల వీలగును
- టయరు రికాలేని సర్వీసు నిచ్చును

టయరుమీద పేరుగాంచిన ఎల్లని చుట్టురేఖకూచి కొనండి!

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్



16-10-59 శుక్రవారం 12-15 గం॥ నుండి
ప్యాలెస్‌లో ప్రారంభం

అద్భుతనన్ని వేళములు ఆకర్షణీయ నృత్యములతోనిండిన ఉత్తమ వినోదరస చిత్రము.

ఫిల్ మాలయవారు సమర్పించు

దిల్ దేకె దేఖో

తా: సమ్మిళకపూర్, అపాఫారెఖ్, సులోచన, రాజ్ మెహర. ముంతాజ్ అలి, సురేందర్, నూతననటులు: సిద్ధు & మాలిక.
దర్శకత్వం: సంగీతం: లిరిక్స్:
నసీర్ హుసేన్. ఉషా ఖన్న. మజూర్‌సుల్తాన్‌పూరి.

ప్యాలెస్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
స్టేట్ టాకీస్ - హైదరాబాద్.
[Trupix] —చిత్రకళా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
గురుదత్ ఫిల్మ్స్ సమర్పించు

కాగజ్ - కె - ఫూల్

తా॥ వహీదా రెహమాన్, గురుదత్, జేబినాజ్, జానీవాకర్.
అశోక్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
అక్టోబరు 18 తేదీ వరకు 2 థియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30 గం॥
(Trupix) జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

7 వ వారము.
చందమామ ఫిలిమ్స్ వారి

సిపాయి కూతురు

తా:- జమున, సూర్యకాంతం, వాగయ్య, గుమ్మడి, రాజశాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.
రీగల్ టాకీస్
హైద్రాబాద్.
—(పూర్ణా విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి
ముక్కోటి ఆంధ్రుల ఉత్తమ జానపద చిత్రము.
అందరి ప్రశంసలనందుకొన్న చిత్రం

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)



దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.
తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.
దీపక్ మహల్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి - వరంగల్.
ఆటలు: 6-00, మరియు 9-30 గం॥
[Nima] —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్ - ఎ

గురువారం, అక్టోబర్ 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥6-30 సుప్రభాత్(ఎ.కి) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 మొహమ్మద్ ఖాసిమ్: క్లారినెట్ [విజయవాడ నుండిరిలే] 7.45 సంగీతశిక్షణ [విజయవాడ నుండిరిలే] 8-00 అం-వా. 8-15 హిం-వా. 8-30హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీల కార్యక్రమము [ఉర్దూ] 1-30 ఖవ్వాలినాట్ [కి], 1-50 తె-వా. 2-00 శాస్త్రీయ సంగీత్ [కి], 2-10 ఉ-వా. 2-50 వాతావరణసూచన, వ్రసారసమాప్తి.

ప్రసారము II [తరువాయి]
3-45 మాధ్యమిక పాఠశాలలకు [విజయవాడ నుండి రిలే] 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక వ్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ లోకలకు 7-00 తె-వా. 7-15 ఉర్దూ పద్య పఠనము 7-30 గతంలోకి నడిచివెళ్ళితే, కొండాపూర్ ప్రసంగము 7-40 విరామ సంగీతం [కి] 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో న్యూస్ రీల్ [ఢిల్లీ నుండి రిలే] 8-40 విరామసంగీతం [కి], 8-45 సుగమ్ సంగీత్ [ఎ.కి] 9-00అం-వా. 9-15 ఉ-వా. 9-30 అఖిలభారత సాహిత్య కార్యక్రమము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 1-00 ఎస్. భానుమతి 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ [కి], 2-20 ఎస్. భానుమతి 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె. 9-15 లలిత సంగీత్: నేతి శ్రీరామశర్మ 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840కిలోసై]

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 మొహమ్మద్ ఖాసిమ్‌క్లారినెట్ 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 వ్రసార సమాప్తి-

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, [హైదరాబాద్ నుండి రిలే], 1-00 పెమ్మరాజు సూర్యారావు 1-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ [కి], 1-50 తె-వా, 2-00 వ్రసార సమాప్తి-

3-30 వయొలిన్: నిలయవిద్యార్థి సుడు 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, షేక్‌స్పియర్ కథలు: కింగ్ లియర్ ప్రసంగం, బృందగానము ఈవారపుకథ: ఆండ్రోక్లీస్ సింహం, ప్రసంగం 4-15 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం 7-30 గతంలోకి నడిచివెళ్ళితే: కొండాపూర్, ప్రసంగము [హైదరాబాదు నుండి రిలే], 7-40 విరామ సంగీతం [కి], 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 మొహమ్మద్ ఖాసిం: క్లారినెట్ 9-00 అం-వా, 9-15 ఫిల్మ్‌సంగీతం [కి], 9-30 అఖిలభారత సాహిత్య కార్యక్రమము "లావణ్యవతి" 10-00 పెమ్మరాజు సూర్యారావు 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి-

---

నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘం

హైదరాబాదు, అక్టో 13

నిజామాబాదు బీడీ మజ్దూర్ సంఘ అధ్యక్షులుగా శ్రీ ఎస్.బి. గిరి ఎన్నికయినారు. దీని సర్వసభ్య సమావేశం ఈమధ్య జరిగినది. శ్రీయుతులు, టి-వి. రాజగణేశ్, ఇస్తిఖారోద్దీన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు-

నగర వార్తలు

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

హైదరాబాద్ హిందీ ప్రచార సభ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగినవి తొలి సమావేశం అక్టోబర్ 8వ తేదీన సభ అధ్యక్షులు శ్రీ ఆచు తరెడ్డిజర్గ తతన జరిగినది. 1959-60 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికైనది:-

అధ్యక్షులు, కె. అచ్యుత రెడ్డి. ఉపాధ్యక్షులు ఎల్. ఎన్. గుప్త, పండిత్ నరేంద్రజీ, కోశాధికారి గోపాల్ రావు ఎర్రోటే, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయరావు అవారడి, సహాయ కార్యదర్శి పూనమ్‌చంద్ సిసోడియా పరీక్షామంత్రి గోపాల్ రావు ఆప్సాగికర్, శిక్షామంత్రి రాజకిశోర్ పాండ్య ప్రచార మంత్రి చంద్రగుప్త ఆర్య, సాహిత్యమంత్రి రాజవీర్ ఆర్య

విద్యానగర్ లో విజయదశమి

విద్యానగర్ లో విజయదశమినాడు గాంధీ విద్యాలయావరణలో శ్రీ ఆర్. ఎస్. పెమ్మరాజు ఆధ్యక్షతన, కవి సమ్మేళనము జరిగినది. శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు, మాదిరాజు, శిష్టాశాండిల్య, గుమ్మలూరు బుచ్చిరామారావు పాల్గొన్నారు. సాయంకాలము సెవన్ స్టార్సు నిండికేటువారి "హాస్య తరంగిణి" అను హాస్య రస భరితమైన వ్రతికను శ్రీ సువర్ణసూర్య ప్రకాశరావు ఆవిష్కరించిరి. సభకు అధ్యక్షత వహించిన శ్రీ మాదిరాజు జనార్దనరావు "సెవన్ స్టార్సువారి" కృషికి చాలా అభినందించారు. శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు శ్రీ గుమ్మలూరి నరసింహశాస్త్రి ప్రసంగించారు. సంస్థ కార్యదర్శి శ్రీ శిష్టా జగన్నాథం సంస్థయొక్క ఆశయాలు సూచించారు. కార్యక్రమము సంస్థ అధ్యక్షులు శ్రీ బి. ఎ. వి. శాండిల్య కృతజ్ఞతలతో సభముగిసింది.

జీర్ణోద్ధార సంపోషణ కల్యాణోత్సవం

శ్రీ మద్విశ్వకారినామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ త్రయోదశి బుధవారము మొదలు శుక్రవారము సరియగు 14 అక్టోబరు 1959 నుండి 16 అక్టోబరు 1959 వరకు రామకోట్ లోని రామాంజనేయ మందిర జీర్ణోద్ధార సంపోషణ కల్యాణోత్సవము జరుగును.

కార్యక్రమం: 14-10-59 సాయంకాలము 5-30 నుండి రాత్రి 9 వరకు గణపతి పూజ.

15-10-59 ఉదయము 7-00 నుండి 12 వరకు మూలమంత్రాన్ని స్థానము. పగలు 12 నుండి 5-30 వరకు బీదలకు అన్నదానము.

16-10-59 ఉదయము 6-30 నుండి 12 వరకు కల్యాణోత్సవము పగలు 12 నుండి 5-30 వరకు బీదలకు అన్నదానము.

కేసరి యువజన సంఘము

కేసరి యువజన సంఘం [ముషీరాబాద్] వారు విజయదశమి సందర్భముగా గత శనివారము రాత్రి "మందారాలు" అను బాలనాటికను బాలురచే ప్రదర్శింపజేసినారు. కుమారి జి. భారతిబాయిచే నృత్య ప్రదర్శనములు జరుపబడినవి. నాటకానంతరమునంఘ కార్యదర్శి శ్రీ గాడిపల్లి సూర్యనారాయణ కృతజ్ఞతలర్పించారు.

కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం

"కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో గత సెప్టెంబరు నెలలో 2,500మంది పాఠకులు గ్రంథాలయమును దర్శించి 4,000 గ్రంథములను పరిశీలించిరి- ఇదికాక మరి 900 గ్రంథములు ఇంగ్లీషీయబడినవి-"

అభ్యుదయ కళాసమితి

అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యమున నవంబరు 30 వ తేదీనాడు మహాకవి గురజాడ జయంతి ఉత్సవము జరుగనున్నది- ఆ సందర్భమున పురస్కరించుకొని కళాసమితి వివిధ కార్యక్రమములను నిర్వహించదలచినది-

ఈ పోటీలలో ఎవరైనను ఎట్టి రుసుము లేకుండా పాల్గొనవచ్చును- పోటీలలో పాల్గొనదలచినవారు తమ పేర్లను పోటీ జరుగుటకు ముందుగా ఆయా సంచాలకులకు అందించవలెను- పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు గురజాడ జయంతి ఉత్సవమునాడు ఇవ్వబడును- ఉత్సవము సందర్భమున కవి సమ్మేళనము, సాహిత్యగోష్ఠి జరుగును.

నవ్యసాహితీసమితి బహుమతి ప్రదానోత్సవంనాటకప్రదర్శనం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన ది. 18వ అక్టోబరు ఆదివారం సాయంత్రం 6 గం॥ లకు ఆంధ్ర యువతి మండలి హాలు [బర్‌కత్‌పుర]లో 1958 సం॥ లో ఉత్తమ కథానిక "అపరాజిత" [భారతి. మార్చి. 1959] రచయిత. శ్రీ "రంగారావ్"కు ఉత్తమ కథకు పారితోషికంగా సమితి ప్రకటించినరు: 116 లను శ్రీమతి దువ్వూరి

ది సీమ బంజర్ల పంపిణీ విధానము

ప్రభుత్వ ఉత్తర్వునకు వివరణ

అవనిగడ్డ, అక్టోబర్ 13

దివిసీమ బంజరు రైతు సంఘాధ్యక్షులు శ్రీ సిద్దినేని వెంకట సుబ్బారావు బంజరు భూముల పంపిణీ విషయమై ప్రభుత్వము పునఃపరిశీలన జరిపి యిచ్చిన ఉత్తర్వునకు హర్షము తెలుపుతూ ఈ విధంగా ప్రకటన చేశారు:

గత సంవత్సరము జులై నెలలో ప్రభుత్వపు బంజరు భూములను వ్యక్తికి ఎకరం మాగాణి లేక అయిదు ఎకరాల మెట్టపంటున పంపిణీ చేయాలని ఉత్తర్వు జారీచేసింది 1958 సెప్టెంబరు 6వ తేదీన కోడూరులో జరిగిన దివిసీమ బంజరు రైతుమహాసభకు అప్పటి రెవిన్యూమంత్రి కీ॥ శే॥ కళా వెంకటరావును ఆహ్వానించి బీదలకు ఎకరము పంటున యిస్తే చాలదని కనీసము రెండున్నర ఎకరాలపంటున యివ్వాలని విజ్ఞప్తి చేసినాము- ఈ విషయమై పరిశీలన చేయగలనని చెప్పారు- తరువాత 1959 జూన్ 11న ఆగస్టు 1వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ కె- వి- రంగారెడ్డిగార్లను పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు నాయకత్వాన దివిసీమ బంజరు రైతుసంఘమువారు కలుసుకొని రెండున్నర ఎకరాల మాగాణి యిస్తేనేతప్ప బీదలకు జీవనోపాధి చాలదని విజ్ఞప్తి చేశారు-

ఈ విషయమై ప్రభుత్వము బీద రైతులందరుదయయుంచి ఈ సమస్యను పునఃపరిశీలన జరిపి రెండున్నర ఎకరాల మాగాణి లేక అయిదు ఎకరాల మెట్టపంటున బంజరు భూములు పంచుటకు అంగీకరించింది- ప్రభుత్వము యిచ్చిన కొత్త ఉత్తర్వు ననుసరించి-

[1] వ్యక్తికి రెండున్నర ఎకరాల మాగాణి లేక అయిదు ఎకరాల మెట్ట పంచి పెట్టబడును- ఒక ఎకరము మాగాణి రెండు ఎకరముల మెట్టకు సమానము-

[2] భూమి లేని పేద అంటే రెండున్నర ఎకరాల మాగాణి లేక అయిదు ఎకరాల మెట్టగలవారని అర్థము. గవర్నమెంటు బంజరుభూమి ఆక్రమించిన రైతు పైనవివరించిన విధముగా భూమిలేని పేద అయినచో తన సొంతభూమి, ఆక్రమించినభూమి కలిపి రెండున్నర ఎకరాల మాగాణి లేక అయిదు ఎకరాల మెట్టకంటే ఎక్కువ వుంటే మిగతా భూమినుండి తొలగించబడగలరు-

[3] రైతుల భూముల ప్రక్కన వున్న బంజరు భూములను, ఆ రైతుకు ఆ పు సరాన్ని బట్టి ఒక ఎకరము మాగాణి లేక రెండుఎకరాల మెట్టకు ఎక్కువ కాకుండా అతరావు చేటుకు యివ్వవచ్చును-

[4] మాగాణి భూమి రెండున్నర ఎకరాల వంటున పంచిపెట్టుటకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారికి అధికార మివ్వబడినది-

[5] ప్రజావసరాలకు వలయు పారంబోకులనుండి ఆక్రమణదార్లను తొలగించెదరు- అభ్యంతరము లేని పారంబోకుల విషయము అధికారులు విచారించి నిర్ణయింతురు. ప్రభుత్వము వారి అనుమతి లేకుండ, యికముందు బంజర్లను ఆక్రమించువారిని, భూములలో వంట ఉన్నప్పటికి భూములు బాగుచేసినప్పటికి, ఎట్టి విచారణ లేకుండా తొలగించబడగలరు-

ప్రభుత్వమువారు యిచ్చిన యీ కొత్త ఉత్తర్వుల ప్రకారము, బంజర్ల పంపిణీ సక్రమముగా, సత్వరముగా జరుగుటకు బంజరు రైతులంతాతోడ్పడగలందులకు కోరుచున్నాను-"

దేశంపట్ల పౌరులకు గల బాధ్యతలు

ప్రతి ఒక్కరు సమర్థంగా నిర్వహించాలని శ్రీమతి ఇందిరా గాంధి

సాంగ్లి, అక్టోబర్ 13

జాతీయ ఐక్యతను పరిపోషించుకొంటూ ప్రపంచంలోని పురోగామి దేశాల పద్ధతిన మన అన్నిశక్తులనూ దేశాభివృద్ధికై కూడగట్టుకొని పని చేయాలన్నారు శ్రీమతి ఇందిరా గాంధి-

దక్షిణ సతారా జిల్లాలోని ఇస్లాంపూర్ లో పెద్దబహిరంగసభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి గడచిన కొన్ని సంవత్సరాలలో మనం కొంత అభివృద్ధి సాధించామని బహుశా ఇంకా సాధించాల్సినది చాలా ఉన్నదని అన్నారు- ప్రతి ఒక్కరు దేశంపట్ల మన విధులేమిటో గ్రహించాలి. వానిని పూర్తిచేయాలి- స్వాతంత్ర్యానికి పూర్వంవలె ఉత్సాహంతో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని మిగతా దేశాలతోపాటు సమర్థంగా ముందుకు పోవాలని కోరారు శ్రీమతి గాంధి-

ప్రసన్నకుమారి అందజేయడానికి అంగీకరించినారు. ఆదేరోజున నవ్యసాహితీ సమితి నాటకశాఖ తెలుగు - నీడలు (రచన: శ్రీ పాలగుమ్మి పద్మరాజు) ప్రదర్శిస్తారు.

రాష్ట్ర వార్తలు

కాకినాడ

ఆంధ్రకళా పరిషత్తు కార్యాలయమునందు "జాతిపిత జయంతి" ఉత్సవమును, పరిషత్తు సభ్యులు జరుపుకొన్నారు-

"ఆకుంఠిత మయిన శౌచ, ధర్మ, శాంతి అహింసా సిద్ధాంతాలనుఅశేష భారత ప్రజానీకానికి అందజేసి, తన మహోన్నత్యాల, దివ్యశాంతి జ్యోతి చేయాన్ భారత దేశాన్ని భాసింపజేసిన పూజ్యబాపూజీ 90వ జన్మదినమును "జయంతి" పేరిట మనం నేడు అత్యంత ఆనందదాయకరంగా ఆచరించుకొనుచున్నాం, మన జాతిపితయైన మహాత్ముని మహోత్కృష్టమైన దివ్య సందేశాలను సంస్మరించి, మనజన్మలను తరింప జేసికొందాం" అని జయంతి సదస్సులో పాల్గొన్న కవయిత్రి శ్రీమతి విరభద్రాంబాదేవిఅభిభాషించిరి- పరిషత్ సభ్యులయిన పలువురు కళాకారులు, కవులు, పండితులు, గాంధీజీ సిద్ధాంతముల గూర్చి ఉపన్యసించిరి.

ఉదయం తెండా ప్రతిష్ఠాపన, రఘుపతి రాఘవ రాజారాం, ప్రార్థన, ప్రశస్తాంజలి, సూత్రయజ్ఞం యిత్యాది కార్యక్రమం శ్రీ మోహన్ రాయ్, వేంకటరమణ్ రాయ్‌గార్ల ఆధ్వర్యమున యథావిధిగా జరుపబడింది- గాంధిదేవుని విగ్రహానికి పూలమాలలు వేయబడినవి- పూజావిధానం వైదిక పోకడగా జరిగింది- బాపూజీకి అత్యంత ప్రేమాస్పదమయిన భగవద్గీతలను, చిరంజీవి ఆదిత్య సౌభాగ్యలక్ష్మి పారాయణ చేసిన పిదప బాలబాలికలకు "జయంతి" మిఠాయి పంచిపెట్టిరి.

పెద్దాపురం

భారతదేశ మందేగాక, ఖండఖండాంతరముల యందును, తన అఖండశాంతి జ్యోతిని వెలిగించిన మార్గదర్శకుడు, యుగపురుషుడు, మన పూజ్య బాపూజీయేయని, ఆంధ్ర ప్రదేశ్ సంగీత, నాటక, నాట్య, విశ్వకళా సాహిత్యపరిషత్ (పెద్దాపురం) శాఖ వారు ఏర్పాటుచేసిన గాంధీ జయంతి ఉత్సవసభలో "కళాదర్శక" వేంకట సత్యనారాయణ్ రాయ్ శాస్త్రి (రమణశ్రీ) ఉద్ఘాటించిరి- ఉదయం త్రివర్ణ పతాకమును ప్రతిష్ఠించి, పిదప గాంధీ మహాత్ముని విగ్రహాన్ని పురవీధులలో మంగళ వాద్యములతో ఊరేగించిరి.

సాయంకాలం జరిగిన సభకు శ్రీ మల్లిరెడ్డి నరసింగరావు అధ్యక్షతవహించిరి- శ్రీ పూడిమూడి వేంకటరాజుచే బాపూజీపై వ్రాసిన పద్యములు చదువబడినవి-

డాక్టరు టి-వి- రాఘవ మాట్లాడుతూ భారతదేశానికి అహింస, సత్యం దయ, అస్పృశ్యతా నివారణ, సర్వమానవ సౌభ్రాత్రం మున్నగువాటిని ఎన్నో నేర్పి, మనలను దాస్యవిముక్తులను చేసినదేవుడు గాంధీ మహాత్ముడే అని నుడివిరి.

"కొన్ని వందల సంవత్సరాలు పునాదులువేసుకొని తమ సామ్రాజ్య మహాభవనాన్ని నిర్మించుకొని సుఖవంతముగ స్థిరపడి, భారతదేశాన్ని పిప్పి పిల్చిచేసిన బ్రిటిషు సామ్రాజ్య వాదులను పారదోలి, కేవలం అహింసాయుత శాంతి, సత్యాగ్రహ సమరము ద్వారా, ఒక్క రక్తబిందువయిన స్రవింపనీయకుండ మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన శాంతి సార్వభౌముడు బాపూజీయే అని, రాబోయే ఎన్నో తరతరాల వరకు బాపూజీకి మనమంతా ఋణపడి ఉన్నాం" అనిరి.

శ్రీ వడ్లమాని విశ్వేశ్వర శర్మగారి తుదివలుకులతోను, వందన సమర్పణలతోను సభ ముగిసింది-

వేటిరాత్రి "గొంచాల" రాజా సోదరదళం వారిచే శ్రీ పెద్దింటి గోపాలాచార్యులు రచించిన 'గాంధీ విజయం' అను బుర్రకథ చెప్పబడినది.

మహబూబ్ నగరం

శ్రీ ఏగూరు చిన్నప్ప, ఎం- ఎల్- ఏ- [కాం] అధ్యక్షత్వంలో మహబూబ్ నగరం జిల్లాఅంతటా మద్యనిషేధ ప్రచారం విస్తృతంగా జరుగుతున్నది- గాంధీజయంతి రోజు మొదలు నిన్న శుక్రవారమువరకూ మహబూబు నగరములోని హరిజనవాడ, మ్యాకలబండ, బండ్లగేరి, మ్యాదరిగేరి, జాంబగేరి, ఈరణ్ణపేట, కుమ్మరిగిరి, ఇబ్రాహీం అలీ లైన్ మిల్లు వీధులలో మద్యనిషేధ ప్రచారసభలు జరిగినవి- శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ ఏగూరు చిన్నప్ప, జిల్లా మద్యనిషేధ ప్రచార సమితి కన్వీనర్ శ్రీ ఎల్- శ్రీనివాసరావు ప్రభృతులు మద్యపానం వలన కలిగే నష్టాలను వివరించారు- తెలంగాణకు మద్యనిషేధచట్టాన్ని విస్తరింపజేయక పోవడం అన్యాయమని పేర్కొంటూ వెంటనే విస్తరింప జేయాలనికోరుతూ ఆ సభలలో తీర్మానం ఆమోదించబడింది-"బాగుబోతులుండే సమాజం కన్న దరిద్రులుండే సమాజమేమేలు" అనే గాంధీజీ సూక్తికూడ ప్రచారం చేయబడింది-

ఉత్తర్వులో అణు విద్యుత్ కేంద్రం

కెన్నెడీ, అక్టో 13

ఉత్తర్వులో అణు విద్యుత్ కేంద్రం మొదటి టర్బైజనరేటర్లకు ఆర్మేచర్ ఇప్పుడు నిర్మింపబడుతున్నది- ఈఅణు విద్యుత్ కేంద్రం 1961 నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది-

నిర్మాణ కేంద్రం నుండి మా విలేఖరి ఇలా వ్రాస్తున్నారు: "ప్రపంచంలోనే అత్యంతమైన దేవదారు వృక్షాలమధ్య ఇప్పుడే అణు విద్యుత్ కేంద్రపు మొట్ట మొదటి నిర్మాణాలు లేచాయి. ప్రస్తుతం "మెషీన్ రూమ్" కోసం 24 మీటర్ల పొడవు భవనం ఒకటి నిర్మింపబడుతున్నది- ఈ భవనం ముందుగా రియిన్‌ఫోర్స్ కాంక్రీటుతో తయారు చేయబడిన విడిభాగాలతో నిర్మింపబడుతున్నది-

1,00,000 కిలోవాట్ల కెపాసిటీ గల రెండు టర్బో జనరేటర్లు చురుకుగా నిర్మింపబడుతున్నాయి-

వీటి ప్రక్కనే రియాక్టర్ విభాగం ఉన్నది- క్లిష్టమైన యీ నిర్మాణం "మెషీన్ రూమ్" భవనంకంటే రెండంతలు పెద్దది- రియాక్టర్లకు కొద్ది మోతాదుల యురేనియం ఇంధనంగా ఉపయోగింపబడుతుంది- 90 టన్నుల యురేనియం వేయబడినట్లయితే విద్యుత్ కేంద్రం రెండు సంవత్సరాల వరకు ఆటంకంలేకుండా పనిచేస్తుంది- మామూలు విద్యుత్ కేంద్రానికైతే ఇంతకాలంలో వందలకొద్ది టన్నుల బొగ్గు అవసరమవుతుంది-

రియాక్టర్ కోసం నిర్మింపబడుతున్న భవనం గట్టిదాల్లో 10,000 ఘనపు మీటర్ల ప్రత్యేకమైన కాంక్రీటుపోయబడింది- దీనిమూలంగా రియాక్టర్‌లో పనిచేసేవారికి రేడియేషన్ దుష్ఫలితాలు కలుగకుండా రక్షణ యేర్పడుతుంది-

ఈ విద్యుత్ కేంద్రం ప్రక్కనే ఒక పెద్ద రిజర్వాయర్ వ్యవస్థానదిపైన నిర్మింపబడుతున్నది- దీనికి అవసరమైన ఆనకట్ట నిర్మాణం అప్పుడే పూర్తయింది- జనరేటర్లను చల్లబర్చటానికి యీ రిజర్వాయర్‌లోని నీరు ఉపయోగింపబడుతుంది-

---

సాత్నాల వాగుమీద ప్రాజెక్ట్

పి- డబ్ల్యు- డి- మంత్రికి ఆదిలాబాదు కాంగ్రెసు కార్యకర్తల అభ్యర్థన

ఆదిలాబాదు, అక్టో 13

ఆదిలాబాదు కాంగ్రెసు కార్యాలయమునందు పి. డబ్ల్యు- డి- మంత్రి శ్రీ జె- వి- నరసింగరావు 8వ తేదీన కార్యకర్తల సమావేశమునందుఉపన్యసించారు- ఈ సమావేశమునందు జాలూకా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ భోజారెడ్డి వరదల వలన ఆదిలాబాదు జాలూకాలో జరిగిన విపరీత నష్టమునుగూర్చిమంత్రికివిన్నవించారు- జాలూకా కాంగ్రెసు పక్షమున ఒక వినతిపత్రము సమర్పించబడింది- దానిలో 1960 సంవత్సరము అంతములోగా ఈ క్రింది పనులు కావలెనని కోరారు-

(1)ఆదిలాబాదునుండి బేలా గ్రామం వరకు ఒక పి- డబ్ల్యు. డి- రోడ్డును నిర్మించుట మరియు కైవద్ గ్రామమునందు ఒక ప్రభుత్వ చికిత్సాలయము నెలకొల్పుట-

[2] వరదలవల్ల దెబ్బతిన్న గ్రామములకు అటవీశాఖనుండి ఉచితముగా ఇండ్లుకట్టుకొనుటకు కర్రె ఇప్పించుట.

[3] భారీ గ్రామము [బేలా హాల్కా] నందుగలపాడుబడ్డ చెరువును అత్యవసరముగా బాగు చేయించుట-

[4] ఏటిఒడ్డున వున్న గ్రామములకు వేరే స్థలమున ఇండ్లు కట్టుకొనుటకు అత్యవసరముగాస్థలములేర్పాటు చేసి తగినసహాయము గావించుట.

(5) ఈ సంవత్సరము వ్యాపార సంబంధమైన పన్ను వసూలు చేయకవెంటనే తళ్ళాపీలు వగయిరా మంజూరు చేయించుట-

[6] వ్యవసాయదార్లకు సంబంధించినంతవరకు బకాయల వసూళ్ళు ఈ సంవత్సరము ఆపుచేయుట-

(7) ఆదిలాబాదుదాలూకాలోగల పెద్దవాగు!"సాత్నాల"మీద ఒకప్రాజెక్టును నిర్మించి ఇకముందు ఈవాగులో వరదలవలన గ్రామములకు నష్టము కాకుండా చూచుట-

లేఖావళి

ఆర్.టి.సి. పేపర్ పార్శిళ్లు

ఆర్యా!

నేడు రేపు ఏ బస్ రూట్లు చూచినను వాటి ఏర్పాట్లు చాల అవకతవకలుగాఉన్నవి. ప్రయాణీకులకు కల్గుచున్న ఇబ్బందియేకాకమామకు ఆర్-టి-సి-ద్వారా వచ్చుపార్శిళ్లు కూడ మధ్యమధ్య మాయ మగుచున్నవి- గమ్యస్థానం చేరుకొనుటలో కలుగు జాప్యం చెప్పనలవికాదు- కావున ఆర్.టి.సి. అధికారులు ఈఅంశాన్ని గ్రహించి ప్రజలకు సకాలంలో వార్తాపత్రికలు అందుటకై పత్రికల పార్శిళ్లను వాని గమ్య స్థానాలకు సరిగా చేర్చాలని కోర్తాను-

ఇట్లు
ఒక న్యూస్ పేపర్ ఏజంట్

పాడునగర్ పంచాయత్ సమితి

మహబూబ్‌నగర్, అక్టో 13

షాద్‌నగర్ జాలూకా కాంగ్రెసు అధ్యక్షులు రాంరెడ్డి పాడునగర్ జాతీయ పంచాయత్ సమితి అధ్యక్షునిగాను కె. వి- ప్రతాపరెడ్డి ఉపాధ్యక్షునిగాను ఎన్నుకోబడినారు-

రు. 6/- రిస్టువాచి

5 సం॥గ్యారంటీ 15 జూయల్స్ గల రిస్టువాచీ రు. 6/- లకు లభించును, పైనుసిస్టమ్‌గలదు. పోస్టేజి అదనము. మా కామినీ సెంటును పరీక్షార్థాతి చేయుటకు యీ పథకం ప్రవేశపెట్టబడినది, పూర్తి విశ్వాసము లేక డబ్బు వాపసు. నేడే వ్రాయండి.

London Commercial Co.
P. B. 2 (w- 56)
AMRITSAR.

వి. శాంతారామ్ వారి

గైరంగ్

(టెక్నికలర్ చిత్రము)
దర్శకత్వం: శాంతారామ్
సంగీతం: సి. రామచంద్ర.
తా॥ సంధ్య, మహిపాల్, ఆగ, వందన.

ప్రభాత్
హైదరాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్
సికింద్రాబాద్.
ఆటలు: 6-15, 9-30 గం॥
గమనిక:
రెండు థియేటరులలోను స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు.
కాంప్లిమెంటరీలు లేవు.
[Nima]

10 వ సంయుక్త వారం!
పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ తెలుగు చిత్రం]

కమల్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
హామా - వరంగల్.
(Trupix) శ్రీ సి. శాస్త్రి రెవన్ రిలీజ్

గ్రామ వార్తలు

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి: నూతన కార్యవర్గ సమావేశం

సూర్యాపేట, అక్టో 18

దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర, విజయవాడ శాఖాలయభవనమునందు 8 వ తేదీన (శ) చావలి శోషేశ్వరరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారకమండలి నూతన కార్యవర్గ ప్రథమ సమావేశము జరిగినది. ఈసమావేశమునందు హైస్కూళ్ళలోను, మిడిల్ స్కూళ్ళలోను హిందీ పండితులుగా పనిచేయుచున్న వారికి తెలుగుపండితులకువలె పంచ్యుత పరీక్షలో ఉత్తీర్ణులయిఉన్న మూడు అడ్వాన్సు ఇంక్రిమెంటులు ఇవ్వవలసినదిగా ప్రభుత్వమును కోరారు- తెలంగాణా ప్రాంతమునందలి హైస్కూళ్లు మిడిల్ స్కూళ్ళ యందు శ్వాలిఫైడ్ హిందీపండితులను నియమించు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వమును కోరనయినది. తెలంగాణలో హిందీ ప్రేమి మండలులను, హిందీప్రచారక మండలులను నెలకొల్పి హిందీ ప్రచారమును వృద్ధిచేయుటకుగాను హిందీ ఆర్గనైజర్ లను నియమించవలసిందిగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ-మద్రాసును కోరనయినది. నవంబరు 30 వ తేదీలోగా దక్షిణభారత హిందీ ప్రచారసభ- ఆంధ్రకు ప్రతినిధులను ఎన్నుకొని తెలియజేయ వలసిందిగా జిల్లా ప్రచారక మండలులను కోరనైనది.

యలుకూరు గంధాలయ ప్రారంభోత్సవము

గద్వాల, అక్టో 13

ఈనెల 7 వ తేదీన గద్వాలతాలూకాలోని యలుకూరు గ్రామములో యువక విజ్ఞానమండలి గంధాలయ ప్రారంభోత్సవము జరిగినది.

ప్రారంభోత్సవము వైదికబద్ధంగా పరవ్యతీపూజ పూర్వకంగా శ్రీ గొట్టిముక్కుల కృష్ణమూర్తి కావించినారు- ప్రారంభోత్సవం తర్వాత జరిగిన సభలో కృష్ణమూర్తి గంధాలయములు వాని ఆవశ్యకత అనువిషయములపయి మాట్లాడినారు. ఈనాడు ప్రజాస్వామ్యం అవతరించి, పంచాయతీ సమితులు అవతరించనున్నపని ప్రభుత్వపరిపాలన మీద కట్టు మొలచిన ప్రతివానికి సంక్రమించినందున యీపాత్రుడ్వినియోగం కావడానికి విజ్ఞానం అవసరమంటూ విజ్ఞానహీనులుపరిపాలకులైతే అధికారులు యెంత చదివినవారైనా వచ్చివానిచేతి రాయిమాదిరి ప్రజలకు ప్రాణాంతకమగుతుందన్నారు. పథోజన విద్యావిధానం వివరిస్తూ గ్రామీణులందరూ గంధాలయానికి ధన సహాయం యేదోరూపంలో చేస్తున్నారు కాబట్టి గ్రామంలోని ప్రతిమనిషికి గంధాలయంలో హక్కు వుందంటూ చదువరులయిన గ్రామీణులు రానివారిని గంధాలయానికిరప్పించుకొని పత్రికలను లోలోపల చదువుకొనే బదులువారికి చదివి చెప్పండి" అన్నారు-

వన్యమృగసంరక్షణ వారోత్సవం

ఆదిలాబాదు, అక్టోబరు 13

ఎంత కష్టపడి అయినా సరే వన్యమృగ సంరక్షణకు పూనుకోవాలి అని ఆదిలాబాద్ ఫారెస్ట్ ఆఫీసులో అక్టోబరు 8 న పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ జె. వి నరసింగరావు వన్యమృగ వారోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు. వన్య మృగాల్ని చంపడం నిరోధించబడాలని ఆయన కోరారు.

కలెక్టరు శ్రీ వి, శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కే. ఆశన్న (ఎం. పి), గంగారాం [ఎం. ఎల్. సి], సుధాకరరెడ్డి (డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్) కూడా ప్రసంగించారు.

ఉపయోగమైన పుస్తకములు

How to Spell & Increase Your Word Power Rs. 2.00
Speak Better Write Better English Rs. 2.00
World Information-1959 (Reference Material for Home, School & Office-960 Pages) Rs. 7.50

పై మూడు పుస్తకములు;

ఆనంద్ బుక్ హౌస్

సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్, బ్యాంక్ రోడ్, హైదరాబాద్.

(A. A)

దీపావళి అవసరములకు జ్ఞాపకముంచుకోండి

రుంగ్టా డ్రెసెస్

నిత్య కృత్యములకు మరియు పండుగలకు ప్రత్యేకమయిన దుస్తులు లభించును.

రుంగ్టా & కంపెని

పత్తర్ గట్టి హైదరాబాద్ ఫోన్: 5560 | మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్ ఫోన్: 74291

(A. A)

ఇండియాకు సమర్థవంతమైన సైన్యం ఉన్నది

చైనా దురాక్రమణను బాగా ఎదుర్కొనగలదని లార్డ్ మౌంట్ బాటెన్

చార్లెస్ టన్ (దక్షిణ కారొలినా), అక్టోబర్ 13

బ్రిటిష్ పరిపాలనలో ఉన్న నాటికన్నా స్వతంత్ర భారతం ఎక్కువ సమర్థవంతంగా చైనీస్ దురాక్రమణను ఎదుర్కొనగలదని నాము భావిస్తున్నట్టు బ్రిటిషు రక్షణ వ్యవస్థ ప్రధానాధికారి లార్డు మౌంటు బాటెన్ అన్నారు.

భారతదేశంలో తుది బ్రిటిషు వైస్ రాయ్‌గా పనిచేసిన లార్డుమౌంటు బాటెన్ దక్షిణ కారొలినాలోని సైనిక కళాశాలలో విశిష్ట ప్రతినిధితో మాట్లాడుతూ సైనిక పరంగా చెప్పాలంటే భారతదేశం తనకు తాను బాగా రక్షించుకొనగలదన్నారు భారత దేశానికి ప్రతిభావంతమైన సైన్యం విమానసౌకర్యాలుఉన్నాయి. పాకిస్తాన్ దళాలకు వలెనే. ఇవి అధిక సమర్థవంతములయినవి అని వివరించారు వీరు. భారతదేశంనుండి బ్రిటిష్ వారు నిష్క్రమించడం ఇండియా స్వయంగా కమ్యూనిస్టు ప్రచారాన్ని వారి ప్రాబల్యాన్ని ఎదుర్కొనడానికి అది పరిపుష్ట మవడానికి తోడ్పడినదని అన్నారు వీరు. కమ్యూనిస్టుల భారతదేశం అణచగలదనివారు.

టిబెటన్లను శాంతితో జీవించనివ్వండి

ఐక్యరాజ్యసమితికి దలైలామా అభ్యర్థన

న్యూయార్క్, అక్టోబర్ 13

టిబెట్ కు శాంతి న్యాయాలతో కూడిన భవిష్యత్తును కల్పించడములో సహాయపడవలసిందిగా దలైలామా ఐక్యరాజ్యసమితిని అభ్యర్థించారు. ఆ సెంట్లీలో టిబెట్ సమస్యను చర్చిస్తే అది మరింత అంతర్జాతీయ క్లిష్టతకు దారి తీస్తుందని కొందరు భావిస్తున్నందుకు సందేహిస్తున్నందుకుదలైలామా విచారాన్ని వెల్లడిస్తూ కావించినఅభ్యర్థనపత్రాలు డెలిగేట్లకు పంచబడ్డాయి.

ఈపత్రులు దలైలామా ప్రతినిధి- సోదరుడుపంపిపెట్టారు. అంతర్జాతీయ టిబెతను పెంచాలని టిబెటన్లు ఎన్నడూ అనుకోడం లేదని తమ జీవితాల్ని తాము శాంతిప్రదంగా జీవించనిస్తే చాలునని కోరుకుంటున్నారని దలైలామా అన్నారు.

కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వార్షికోత్సవము

మంచిర్యాల, అక్టోబర్ 13

శ్రీ జి. గంగారెడ్డి అధ్యక్షతన శ్రీ ఎ. హనుమానులు భవనంలో కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వార్షికోత్సవం గత నెలలో జరిగింది. కార్యదర్శి శ్రీ వెంకటరావు నివేదిక వినిపించిరి. శ్రీ మాధవరెడ్డి పలువురు సొసైటీ అభివృద్ధిగూర్చి ప్రసంగించిరి- ఇంతవరకు సొసైటీ తరపున 47 గృహముల నిర్మాణము జరిగినది. నూతన సంవత్సరానికి ఈదిగువ కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు. జి- గంగారెడ్డి, ఉపాధ్యక్షులు: ఎ- హనుమానులు, కోశాధ్యక్షులు: బిజిలాల్ మార్ పాడి, కార్యదర్శి: వి- వెంకటరావు, మెంబర్లు:- ఎం- అర్జునరావు, కె- విరమణయ్య, ఆర్- హెచ్- మిశ్రా, బి- ఎస్. శర్మ, ఎస్- ఎల్- శాంతం, [టి- ఎం- సి- ప్రెసిడెంటు], జి- వి- పీతాంబరరావు [ఎం- ఎల్- ఏ].

స్విస్ పారిశ్రామిక వేత్తలతో ఒప్పందం

త్వరలో కుదిరే అవకాశం కలదని భారత విదేశ వ్యాపార డైరెక్టర్ జనరల్

జనివా, అక్టో 13

అనతికాలంలో స్విస్ పారిశ్రామిక వేత్తలతో భారతదేశం తన వ్యాపారాన్ని పెంచుకొనగలదని ఈ సందర్భములో ఒకఒప్పందం చేసుకొనబడగలదని విదేశ వ్యాపార భారత డైరెక్టర్ జనరల్ కె బి- లాల్ అన్నారు-

స్విస్ పారిశ్రామిక వేత్తల సహాయతో భారత దేశంలో గడియారాల ఫ్యాక్టరీని నెలకొల్పుటకై తాము సంప్రదింపుల జరిపామని అవి విజయవంతంగా జరిగినవని సూచించారు-

భారతదేశం పశ్చిమ ఐరోపా దేశాలకు తాను ఎగుమతిచేసే దానికన్నా అరురెట్లు అధికంగా దిగుమతి చేసుకొంటున్నదని ఈ పరిస్థితి సర్దవలసిన అవసరం కలదని అన్నారు-

సర్వోదయ ఇండస్ట్రీస్

సికింద్రాబాద్, అక్టోబరు 13

మల్లాపిగిరి పంచాయత్ బోర్డు సభ్యుడు, ప్రముఖ సాంఘిక సేవకుడగు శ్రీ కె. శ్రీరంగాస్త్రి విజయదశమిరోజున సర్వోదయ ఇండస్ట్రీస్ అను లఘుపరిశ్రమల సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థద్వారా ఇనుము ఉక్కు అవసరవస్తువులు, వ్యవసాయ పరికరాలు తయారుచేయబడుతాయి. దీని వర్క్‌షాపులో మెషిన్ శిక్షణ, వడ్రంగం, కమ్మరం, వెల్డింగ్, చిన్న ఫౌండ్రీ ఉన్నందున పరిసర గ్రామాల్లోని వారికిది ఒక శిక్షణ కేంద్రంగా కూడా వినియోగింపబడగలదు.

కేన్సర్ వ్యాధిచికిత్సకు ప్రత్యేక యంత్ర పరికరం

కొలంబో ప్రణాళిక క్రింద కెనడా యిచ్చినదానికి లూధియానాలో ప్రారంభోత్సవం

లూధియానా, అక్టో 12

స్థానిక క్రీస్టియన్ వైద్య కళాశాల, బ్రౌన్ స్మారక ఆసుపత్రి వద్ద రు- 3న్నర లక్షల కోబాల్టు టెలి థెరపీ యూనిట్ కు భారతదేశంలోని కెనడా హైకమిషనర్ చెస్టర్ రానింగ్ నేడు ప్రారంభోత్సవం చేశారు-

బాల లోకుగా ఉన్న పుట్టకురుపు వ్యాధికి ప్రత్యేక చికిత్స చేయడానికి ఉద్దేశించ బడిన యీ యంత్ర పరికరం ఉత్తర దేశంలో మరెక్కడా లేదు, కొలంబో ప్రణాళిక క్రింద పుట్టకురుపు (కేన్సర్) చికిత్సకై భారతదేశానికి కెనడా ప్రభుత్వం దీన్ని బహూకరించినది-

భారతదేశంలో నెలకొల్పబడిన వాటిలో యిది ఐదవ యూనిట్, మిగిలినవి మద్రాసు, అహ్మదాబాద్ కలకత్తా, బొంబాయిలో పనిచేస్తున్నవి మరో మూడు యూనిట్లు వెల్లూరు, కటక్, త్రివేంద్రంలలో నెలకొల్ప బడుతాయి.

ఈ యంత్రాన్నిక్కడ నెలకొల్పడం తన ఆరోగ్య సమస్యల్ని పరిష్కరించుకోవాలనే భారతదేశ దృఢ సంకల్పానికి నిదర్శనమని శ్రీ రానింగ్ అన్నారు.

భారతదేశంలో ఇత్మైనైటు ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టో 13

1959 జూన్‌తో ఆఖరయిన అర్థ సంవత్సరంలో భారతదేశంలో 143.000 మెట్రిక్ టన్నుల ఇత్మైనైటు ఉత్పత్తి అయిందని భారతగనుల సమాచారశాఖ ప్రకటించింది.

కేరళ రాష్ట్రంలో క్విలాయిలన్ జిల్లాలో చవారా వద్ద సముద్రపు యిసుకనుంచి చిన్న రాష్ట్రములో కన్యాకుమారి జిల్లాలో మనవాలకురిచీ ప్రాంతంలోని సముద్రపు ఇసుకనుంచీ ఇత్మైనైటును తీస్తారు- భారతదేశములో మొత్తం ఇత్మైనైటు ఉత్పత్తిలో దాదాపు నూరింట 93 వంతులు క్విలాన్ జిల్లా చవారా ప్రాంతంలోనే దొరుకుతోంది

ప్రధానంగా ఎగుమతుల కోసమే భారతదేశంలో ఇత్మైనైటును ఉత్పత్తి చేస్తున్నారు- ప్రధానంగా యునైటెడ్ స్టేట్సు యునైటెడు కింగ్‌డంలకే మనదేశంనుంచి యీ ఖనిజం ఎగుమతవుతోంది.

స్యూయార్క్ ప్రత్తి

స్యూయార్క్, అక్టోబరు 13

ప్రారంభం	32-15
ముగింపు	32-15

రేషన్ పద్ధతిలో చక్కెర అమ్మకం

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 13

ప్రభుత్వం పత్రికా ప్రకటనలో యిలా తెలియజేస్తున్నది:

"పంచదార ఉత్పత్తిలో యీ రాష్ట్రం మిగులు ప్రదేశమయినప్పటికీ నేడు దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలలోగల అధికధర కారణంగా యిక్కడ వరుకు క్రమేణా తగ్గి తత్ఫలితంగా ధర పెచ్చుతున్నది. రాష్ట్రములో సరిపడ పంచదారను పుంచి, దాని ధర పెరుగుదలను అరికట్టటానికై పంపిణీని వ్యాయబద్ధంచేసి, అది వినియోగదారులకుచేరే దశవరకు పంపిణీపై ప్రభుత్వ కంట్రోలుఉండాలని నిర్ణయించబడింది. అత్యవసరమయితే తప్ప మామూలు వ్యాపార సరళితో జోక్యం చేసుకోకుండాను, వినియోగదారులకు మామూలు కిరాణా దుకాణాలలో కావలసిన పంచదార దొరికేటట్టూ చూడుమని జిల్లాకలెక్టర్లకి ఆదేశాలు యివ్వబడినవి. మామూలు కిరాణా దుకాణాన్నిటికి యిదివరకు అవి అమ్మేసరుకు ప్రమాణాని కనుగుణంగా పంచదార కోటాలు సరఫరా అయ్యేట్టు, యే దుకాణదారు కూడా మామూలుగా తనవద్ద సరుకు కొనే వారికి పంచదార లేదని అనకుండా వుండేట్టూ చూడాలని కలెక్టర్లకు ఆదేశాలివ్వబడినవి.

ప్రజలు యీ విషయంలో ప్రభుత్వానికి పూర్తి సహకారం యివ్వాలి- వారు సాధారణంగా ఒక్కసారి యెంత పంచదార కొనుక్కుంటారో అంతే కొనుక్కోవాలి- ఏ కిరాణా దుకాణదారైనా పంచదార లేదంటే ఆ విషయం కలెక్టరుకి కాని అందుకు సంబంధించిన రెవిన్యూ అధికారికిగాని తెలియజేస్తే అట్టి దుకాణదారుపై తగిన చర్య తీసుకోబడుతుంది- పంచదార అమ్మకంలో దుర్నడతవల్ల యే దుకాణదారుకయినా పంచదార కోటా యివ్వబడకపోతే ప్రజలు దానిని కలెక్టర్లు ప్రకటించిన యితర దుకాణాలలో కొనుక్కోవాలనికోరబడుతున్నది-

చిల్లర వర్తకుల డిపాజిట్లు

చక్కెర సరఫరా కొరకు దరఖాస్తులు పెట్టుకున్న కొందరు చిల్లర వర్తకులు వల్లిమ హైదరాబాదు డిప్యూటీ కలెక్టరు కార్యాలయంలో ధరావతు క్రింద రు- 50 లు చెల్లించారు- 1959 సెప్టెంబరు 28వ తేదీ తర్వాత నుంచి జంట నగరాలలో చిల్లర వర్తకుల ద్వారా చక్కెర పంపిణీ చేసే పని మునిసిపల్ కార్పొరేషనులకు అప్పగించబడింది. కాబట్టి పై విధంగా రు- 50 లను డిపాజిటు చేసిన వర్తకులు ఆ పైశాన్ని హైదరాబాదు ఖైరతాబాదులోని డిప్యూటీ కలెక్టరు కార్యాలయం నుంచి వాపసు తీసుకోవలసిందిగా కోరడమవుతున్నది-

పారిశ్రామిక వివాదం

ఏపిట 629 వ నెంబరులారీ యజమానులకీ, డి. శ్రీరాములు అనే పని వాడికిమధ్య అతడు పనినుంచి తొలగించబడిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించబడింది. ఈ వ్యవహారంలో కృష్ణాటల్లా మోటారు రవాణా పనివారల సంఘం శ్రీ శ్రీరాములుకి ప్రతినిధ్యం వహిస్తుంది.

బొంబాయి విభజన దృష్ట్యా తెలంగాణ రాజకీయపరిస్థితి పరిశీలన

తెలంగాణ మహాసభ కార్యవర్గంచే అక్టోబరు 25 న

హయిద్రాబాద్, అక్టో 13

బొంబాయి రాష్ట్ర విభజనకు దారి తీస్తున్న యిటీవలి పరిణామాలదృష్ట్యా తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని సమీక్షించడానికి తెలంగాణ మహాసభ కార్యవర్గ అత్యవసర సమావేశం అక్టోబర్ 25 వ తేదీన జరుగుతుంది. కాంగ్రెసు ప్రత్యేక కమిటి రాష్ట్రాల పునర్విర్మాణాన్ని పునఃపరిశీలిస్తున్న విషయంకూడ చర్చించబడుతుంది.

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్ ప్రభృతులు కలుసుకొనేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపే విషయాన్నికూడ ఆ సమావేశం పరిశీలిస్తుంది.

స్వతంత్రపార్టీపై విమర్శ

లోహియా స్వతంత్ర పార్టీని విమర్శించడంలో ప్రధాని నెహ్రూను సమర్థించారు. బ్రిటన్‌లో కన్సర్వేటివ్ పార్టీ విజయం స్వతంత్ర పార్టీవైపు మొగ్గు చూపదన్నారు. స్వతంత్ర పార్టీ సంకుచిత భావాలుగల అధికారంలేని పెట్టుబడిదారుల పార్టీ అనీ, కాంగ్రెసు విశాల దృక్పథంగల అధికారంలోవున్న విలాస పురుషులైన పెట్టుబడిదార్ల పార్టీఅనీ అయనన్నారు.

స్వతంత్ర పార్టీ ప్రకటన

ఉభయ నగరాల స్వతంత్రపార్టీ ఆర్గనైజింగ్ కమిటీ ఒక ప్రకటనలో ప్రధాని నెహ్రూ హయిద్రాబాద్ బహిరంగ సభలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి స్వతంత్రపార్టీ ప్లానింగ్‌కు వ్యతిరేకమని చెప్పడం పొరబాటని పేర్కొన్నది.

నేను మృత్యుముఖము నుండి బయటపడితిని

నాకు మొదట మలబద్ధమేర్పడి వివరీతమగు కీళ్లనొప్పులు ప్రారంభమైనవి. అందులకుగాను అహమద్ నగరములో 4 మాసములు, పూనాలో 2 మాసములు గొప్ప ఆయుర్వేద వైద్యుల చెంత చికిత్స బడసితిని, వారు నాచే వివిధములగు ఔషధములను సేవింపజేయుటయే గాక, పెద్దపులిక్రొవ్వు, పందికొవ్వు మున్నగువానితో నిత్యము శరీర మర్దనగావించి, పేనుగుబ్బెడ పందిపెంట మున్నగువానితో దేహమంతయు పట్టుచేయుచుండెడివారు. కాని ఫలితము మాత్రము సున్నా, తరువాత బొంబాయి పట్టణమందలి పెద్ద పెద్ద డిగ్రీలుగల ఆంగ్లవైద్యులందరి చెంత చికిత్సలు బడసితిని. వారిచ్చిన ఔషధములకు అంతులేదు. పొడవిన ఇన్‌జెక్షనులకు మితిలేదు చివరకు విద్యుచ్చికిత్సలు కూడ చేసిరి. ఈ చికిత్సలవలన శాశ్వతికముగా వ్యాధి ఒక్కింత శమించినను మరల కొద్దిరోజులకే తీవ్రరూపము దాల్చుచుండెడిది నేను తిన్నగా కూర్చొని సుఖముగా లేవలేకుంటిని. వెల్లకిలా పరుండలేను ఒక ప్రక్క పరున్న రెండవ ప్రక్కకు వత్తిగిల్లలేను. చివరకతలనుకూడ తిన్నగా పైకెత్తలేకుంటిని. దేహమాపాదమస్తకము పోట్లతోను, నొప్పులతోను బాధపడుచుండెడివాడను. మరియు దంతములన్నియు కదిలిపోయినవి. కంటిచూపు చాల భాగము తగ్గిపోయినది. జోడులేనిదే ఒక అక్షరము కూడ కనపడేదికాదు. ప్రతినెల నేను సంపాదించు వందలకొలది పైకము డాక్టర్లకిస్తిరే జమ కట్టుచుండెడివాడను, కాని నా యమబాధలు శమించుటకు మాత్రము అవి దినదిన ప్రవర్ధమానమగుచునేవచ్చినవి. 16 సంవత్సరములు యీ బాధలన్నియు సదోవిధముగా భరించితిని- కాని ఎప్పటికిని తరుణోపాయము కనుపించనందున చివరకు ఆత్మహత్య నేను కొనవలెనని నిశ్చయించుకొంటిని ఆట్టిసమయములో శ్రీ యోగాశ్రమమును గూర్చి విని వెంటనే బయలుదేరి వచ్చి ఆశ్రమాధిపతులగు శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులవారిని దర్శించితిని శ్రీవారి చెంతనుండి 4 మాసములు చికిత్స పొందితిని. దానితో నా బాధలన్నియు తొలగిపోవుటయేగాక, కదలిపోయిన పండ్లన్నియు మరలవిగిసి యథాస్థితికివచ్చినవి మరియు కంటిఅద్దములతో నిమిత్తములేకనే చిన్న చిన్న అక్షరములు కూడ చదవగలుగుచున్నాను. నాకిట్టి మహత్తరమగు చికిత్సచేసి ప్రాణదానమొసగిన శ్రీ యోగీశ్వరులవారికి ఆజన్మాంతము కృతజ్ఞుడను.

ఇట్లు

లక్ష్మణ్ బాలాజీ ఈరాబత్తి

సూపర్ వైజర్, గవర్నమెంటు తపాలా ఆఫీసు, బొంబాయి

బ్రిటిష్ లేబర్ పార్టీ సోషలిజంపై విమర్శ

రామమనోహర లోహియా భావాలు

హయిద్రాబాద్, అక్టో 13

సోషలిస్టు నాయకుడు డా॥ రామ మనోహరలోహియా నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ సనాతన, ఆర్థనైజు సోషలిజం ఫక్కీలో పని చేయడంవలననే యిటీవలి బ్రిటిష్ ఎన్నికలలో లేబర్‌పార్టీ ఓడిపోయిందన్నారు.

సోషలిజం విజయాన్ని సాధించాలంటే అటు ఎడమకుగాని, యిటు కుడికిగాని తిరగరాదన్నారు.

కలెక్టరు కార్యాలయం

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ సర్వంట్ అండ్ కమీషన్ ఏజంటు

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్

ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టో 18

పల్లా ఒక్కంటి:	130 శేర్లు
దొడ్డు బియ్యం	62-0-0 65-0-0
సెంబర్లు కొ॥	64-0-0 68-0-0
పాలిష్డ్ పా॥	72-0-0 77-0-0
కొత్త పాలిష్డ్	70-0-76 0-0
కూళలు	40-0-0 58-0-0
సరంగల్ సాంబా	74-0-0 79-8-0
శనగలు పెద్దవికొ॥	80-0-0 84-0-0
శనగలు చిన్నవికొ॥	50-0-0 54-0-0
మినుములు	52-0-0 56-0-0
పెసలు	45-0-0 43-0-0
శెట్లర	67-0-0 85-0-0
పెసళ్ళు కొ॥	
తెల్ల జొన్నలు	58-0-0 54-0-0
పచ్చజొన్నలు	41-0-0 48-0-0
ఇడవాయలు	290-0-0 300-0-0
పసుపు	95-0-0 105-0-0
ఉల్లిగడ్డ కొ॥	20-0-0 80-0-0
చింతపండు కొ॥	140-0-0 18.-0-0
నల్ల వులవలు	
తెల్ల నువ్వులు	90-0-0 103-0-0

బోధన్ చక్కెర [సంచికి॥]

పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిల్లర కందిపప్పు	75-0-0 80-0-0
సెనగ పప్పు	56-0-0 57-0-0
పెసరపప్పు	70-0-0 71-0-0
మినుపపప్పు	79-0-0 74-0-0
ఆముదాలు	
కంకపిండి	61-0-0 62-0-0
ఇలాతికాయ చి॥	
హెర్ర నువ్వులు	98-0-0 99-0-0
హెర్రబొల్బర్లు	

12 శేర్ల మణుగు

అల్లం	
హెల్లిగడ్డ	10-0-0 11-0-0
వల్లుసూనె	17-14-0 17-15-0

వెండి బంగారం ధరలు

సముద్రాల ఘనులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైదరాబాదు, అక్టోబర్ 18

బంగారం	128-0-0
ఆభరణ చినులు	128-4-0
సవరను	80-0-0
వెండి 100 తు	208-0-0
చిల్లర తు 18	2-1-0

3. వ గోల్డ్ మెడల్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్

1959 అక్టోబర్ 17 నుండి 20 తేదీవరకు

సరోజినీదేవి నాయుడు హాల్

రామ్‌కోట్, హైదరాబాద్.

పోటీలను చూచుటకు మంచి తరుణము.

(1) ఎర్లాండ్ కోప్స్ (వరల్డ్ నెం. 3) డెన్మార్కు.
(2) టాన్ యీ, బిల్లీసన్ & జాలిచీ, మలయా.
(3) లిసోడియన్ & టాన్ థై మ్ బెంగ్, ఇండోనీషియా.
(4) థానూ ఖాజిద్ ఖాయ్, థాయ్‌ల్యాండ్.
(5) అక్రిమ్ బేగ్ ... పాకిస్థాన్.
(6) టి. ఎస్- సేథ్ (ఇండియా నెం- 2) ఎమ్-కె- బొపార్డికర్ సి- డి- విజోరాస్ (ఇండియా నెం. 3) ఎ. ఐ- షేక్, మిస్ సుధేష్ మినోచ (ఆలిండియా యూనివర్సిటీ ఛాంపియన్స్ మరియు మిస్ మందకల్ శార్ (రన్నర్-అప్)

వీరందరు ఇండియా వారే.

రాజస్థాన్ క్లబ్

(ఎ. పి. బి. ఎ. పోషకత్వము క్రింద) నిర్వహింప బడుచున్నది.

(A. A)

కావలి డి. ము. కోర్టులో

O. P. 39/59.

పిటిషనర్లు: 1. ఆరికట్ల బలరామయ్య.
2. Do సుబ్బరాయుడు మైనరైనందున రిప్రెజెంటెడ్ బై గార్డియన్ తల్లి ఆరికట్ల మహాలక్ష్మమ్మ.

VS

రెస్పాండెంటు: కల్లూరి కమలమ్మ.

యీ నెంబరున్న పిటిషనర్లు తమపేర Succession certificate యిప్పించుమని పిటిషన్ దాఖల్ చేసినందుకు నోటీసు నిమిత్తం 17-10-59 తేదీకి వాయిదా వేసియున్నారు- వాయిదారోజు పగలు గం॥ 11-00లకు కోర్టుకు హాజరై ఎవరేగాని అభ్యంతరములున్న యెడల కోర్టులో తెల్పుకోవలెను.

ఎస్.ఎల్.వి. రమణారెడ్డి

వాది తరపు అడ్వొకేట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు

టెండరు ప్రకటన

విషయం:- షమీర్‌పేట నుంచి మేడ్చల్ వరకు % మైలు నుంచి 7/0 వరకు చిన్నరాతి కట్టడం వనులతోసహా రోడ్డు నిర్మాణం.

పై పనులకు టెండర్లు తీసుకోటానికి మొదట 20-10-59 అఖరు తేదీగా నిర్ణయింపబడింది. ఇప్పుడది 29-10-59 వరకు పొడిగించబడింది టెండర్లు 29-10-59 మధ్యాహ్నం 3-30 గంటల వరకు తీసుకొనబడతాయి. అదేరోజు మధ్యాహ్నం 4 గం॥ విప్పబడతాయి.

ప్లాన్‌లు, స్పెసిఫికేషన్లతో కూడిన టెండరుఫారాలు దిగువ పంతకం చేసిన వారికార్యాలయంలో పనిరోజులలో 18-10-59 నుంచి 22-10-59 వరకు లభించగలవు. మిగిలిన విషయాలలో యేమీ మార్పులేదు,

(సం, టి. వీర్నాథ్ రాయ్)

వ. వ. శ. సూపరింటెండింగు ఇంజనీరు, హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాదు-ద.

నెలకు రు. 24/- మాత్రమే.



బుష్ రేడియోలు

సులభమయిన వాయిదాల పద్ధతిపైన

అన్ని తయారీల పాత సెకండ్‌హ్యాండ్ రేడియోలు మార్చుకోవచ్చును.

జె. పి. ఎలక్ట్రోనిక్స్,

టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట,

6, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, టెలిఫోన్: 6806.

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Goikonda Publications Ltd at the GolkondaPatrika Printing PressHyderabad(A.P.